జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | మంగళవారం 18 ఆగస్టు 2026 | సంపుటి : 01 | సంచిక :215 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి చతుష్పాద

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967

## పోలీసు వాహనాల్లోనే

# గంజాయి


### ఇదేనా కూటమి పాలన?

### వైయస్ జగన్ మోహన్ రెడ్డి ట్వీట్

### పోలీసుల వాహనంలో గంజాయి, మద్యం దొరకటంపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి



**తాడేపల్లి:** పోలీసుల వాహనంలో గంజాయి, మద్యం దొరకటంపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రభుత్వం, పాలన ఏ స్థాయిలో కుప్పకూలిందో ఈ ఘటనే నిదర్శనం అంటూ ఫైరయ్యారు. చంద్రబాబూ... - మిగతా3లో




## పంద్రాగస్టు వేళ భారీ ఐఎస్ఐ నెట్‌వర్క్‌ను తుడిచిపెట్టాం

- 200 మందికి పైగా ఆపరేటివ్‌లను అరెస్ట్ చేశాం
- అమిత్ షా కీలక ప్రకటన
- దేశంలో ఉగ్రవాద కార్యకలాపాలపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు
- ఐఎస్ఐ మద్దతు గల షహజాద్ భట్టి నెట్‌వర్క్‌ను నాశనం చేసినట్లు ప్రకటన
- తద్వారా విధ్వంసర దాడుల ప్రణాళికలను భగ్నం చేసినట్లు వెల్లడి

# ధైర్యం ఉంటే అసెంబ్లీకి రండి

- డీఎస్సీపై చర్చించండి
- వైసీపీకి సీఎం చంద్రబాబు సవాల్
- శాసనసభలో మెగా డీఎస్సీ నియామకాలపై సీఎం చంద్రబాబు ప్రసంగం
- గత పాలకులు 5 ఏళ్ల పాటు ఒక్క టీచర్ నియామకాన్ని కూడా చేపట్టలేదు
- మేం అధికారంలోకి వస్తూనే తొలి సంతకం చేసి మెగా డీఎస్సీతో 15,941 ఉద్యోగాలను భర్తీ చేశాం.



**అమరావతి**

మెగా డీఎస్సీ నియామకాల్లో ఎక్కడా డీవియేషన్ లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నియామక ప్రక్రియకు సంబంధించిన వివరాలన్నీ పారదర్శకంగా ఆన్ లైన్‌లోనే ఉంచామన్నారు. వైసీపీ నేతలు హిట్ అండ్ రన్ చర్యలతో దీనిపై దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం ఆక్షేపించారు. డీఎస్సీ నియామకాల అంశంపై శాసనసభలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 'మంచి విద్య, నైపుణ్యాలు అందిస్తే అత్యుత్తమ మానవ వనరులుగా విద్యార్థులు తయారవుతారని మేం విశ్వసించాం. దానికి అనుగుణంగానే చర్యలు తీసుకున్నాం. ఐటీని - మిగతా3లో



## బీజేపీ నూతన జాతీయ కార్యవర్గం


- పురందేశ్వరికి ఉపాధ్యక్ష పదవి
- ప్రధాన కార్యదర్శులుగా 8 మంది
- బీజేపీ జాతీయ నూతన కార్యవర్గం ప్రకటించిన నితిన్ నబీన్
- 13 మందికి బీజేపీ ఉపాధ్యక్ష పదవులు
- 8 మందికి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి పదవులు



## త్వరలోనే ఎలక్ట్రానిక్స్ విడిభాగాల తయారీలో భారత్ స్వయం సమృద్ధి

- అశ్విని వైష్ణవ్ కీలక వ్యాఖ్యలు
- కీలక ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్లలో స్వయం సమృద్ధి సాధిస్తున్న భారత్
- ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్స్ చైనాకు ఎగుమతి చేస్తున్న భారత పరిశ్రమలు
- ఎన్‌క్లోజర్లు, ఆప్టికల్ ట్రాన్స్‌సీవర్స్, ఆనోడ్ మెటీరియల్స్‌లోనూ ఆత్మనిర్భరత

# రాష్ట్రంలో మారిన యూడీఏల ముఖచిత్రం




- కొత్తగా 3 పట్టణాభివృద్ధి సంస్థలు ఏర్పాటు
- ఏపీలో జిల్లాల పునర్వ్యవస్థీకరణకు అనుగుణంగా యూడీఏల పరిధుల ప్రక్షాళన
- పరిపాలనా సౌలభ్యం కోసం నంద్యాల, మార్కాపురం, భీమవరం కేంద్రాలుగా మూడు కొత్త పట్టణాభివృద్ధి సంస్థల ఏర్పాటు
- ఉత్తర్వులు జారీ చేసిన పురపాలకశాఖ

**అమరావతి**

రాష్ట్రంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ తర్వాత పట్టణాభివృద్ధి సంస్థల పరిధులపై నెలకొన్న గందరగోళానికి ప్రభుత్వం చెక్ పెట్టింది. కొత్త జిల్లాల సరిహద్దులకు అనుగుణంగా యూడీఏల పరిధులను హేతుబద్ధీకరిస్తూ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్‌కుమార్ ఇవాళ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా యంత్రాంగంతో యూడీఏ అధికారులకు మెరుగైన సమన్వయం సాధించడం, పరిధిపై స్పష్టత తీసుకురావడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా మార్కాపురం, భీమవరం, నంద్యాల కేంద్రాలుగా మూడు నూతన పట్టణాభివృద్ధి సంస్థలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మొత్తం 11 యూడీఏల పరిధుల్లో సర్కార్ మార్పులు చేసింది. తిరుపతి, విశాఖ మెట్రో రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (వీఎంఆర్డీఏ), పుట్టపర్తి, నెల్లూరు, ఒంగోలు, ఏలూరు, కర్నూలు, కాకినాడ, మచిలీపట్నం, కడప, బాపట్ల పట్టణాభివృద్ధి సంస్థల పరిధులను కొత్త జిల్లాలకు అనుగుణంగా సవరించారు.

ఇక పరిపాలనా సౌలభ్యం కోసం మరో మూడు యూడీఏల పేర్లను ప్రభుత్వం మార్చింది. చిత్తూరు పట్టణాభివృద్ధి సంస్థ పేరును చిత్తూరు, పలమనేరు, కుప్పం పట్టణాభివృద్ధి సంస్థ (సీపీకేయూడీఏ)గా, పలమనేరు, కుప్పం, మదనపల్లె యూడీఏను (అన్నమయ్య పట్టణాభివృద్ధి సంస్థ)గా మార్పు చేశారు. అనంతపురం, హిందూపురం యూడీఏను - మిగతా3లో



## అచ్చెన్న Vs బొత్స

- మండలిలో మాటల యుద్ధం
- మెగా డీఎస్సీలో అక్రమాలు జరిగాయంటూ మండలిలో వైఎస్సార్సీపీ ఆందోళనతో
- తొలిరోజు కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం
- బొత్సపై మంత్రి అచ్చెన్న వ్యాఖ్యలతో మండలిలో దుమారం

**అమరావతి**

మెగా డీఎస్సీలో అక్రమాలు జరిగాయంటూ వైఎస్సార్సీపీ చేసిన ఆందోళనతో శాసనమండలి కార్యకలాపాలకు తొలిరోజు తీవ్ర అంతరాయం కలిగింది. వైఎస్సార్సీపీ నినాదాలతో హోరెత్తించడంతో గందరగోళం - మిగతా3లో



## అణు ప్రమాదంలో న్యాయమైన పరిహారం ఇవ్వకుండా ఆ చట్టం కోర్టులను నిరోధిస్తుందా?

- ఈ చట్టం కింద ఏర్పాటు చేసే నియంత్రణ మండలిలో సభ్యులను నియమించే ప్రక్రియలో ఎలాంటి ప్రయోజనాల సంఘర్షణ లేదనే విషయాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేయాలని ఆదేశం



## 2014 నుంచి నిర్వహించిన పరీక్షలన్నీ రద్దు

- ఝార్ఖండ్ సర్కార్ సంచలన నిర్ణయం
- 2014 నుంచి జరిగిన అన్ని పరీక్షలపై సమగ్ర విచారణకు ఆదేశం
- అన్ని పరీక్షలు, ప్రకటించిన ఫలితాలు, ఎంపిక చేసిన అభ్యర్థుల లిస్టు సహా ఆ సంస్థకు సంబంధించిన ప్రతిదానినీ రద్దు
- కేంద్ర ప్రభుత్వం ఎంఎండీఆర్ చట్టానికి చేసిన సవరణలపై చర్చించడానికి త్వరలో సమావేశమవుతాం.

## త్వరలోనే ఎలక్ట్రానిక్స్ విడిభాగాల తయారీలో

# భారత్ స్వయం సమృద్ధి

భారతదేశ ఎలక్ట్రానిక్స్ తయారీ రంగం సరికొత్త చరిత్ర దిశగా అడుగులేస్తోంది. ఇప్పటివరకు కేవలం స్మార్ట్‌ఫోన్లు, టీవీలు వంటి ఉత్పత్తుల్ని అసెంబుల్ చేయడానికి పరిమితమైన భారత్, ఇప్పుడు ఎలక్ట్రానిక్స్ విడిభాగాలు, ముడి పదార్థాల తయారీలోనూ వేగంగా స్వయం సమృద్ధి సాధిస్తోంది. తయారీ సామర్థ్యాన్ని మరింత పెంచుకుంటోంది. కీలక ఎలక్ట్రానిక్స్ విడిభాగాల తయారీతో దేశీయ అవసరాల్ని దాదాపు పూర్తిగా తీర్చే స్థాయికి భారత్ చేరుకుంటోందని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. అనేక ఎలక్ట్రానిక్స్ విభాగాల్లో 100 శాతం ఆత్మనిర్భరత సాధించిందని లేదా పూర్తి స్వయం సమృద్ధికి అత్యంత చేరువలో ఉందని స్పష్టం చేశారు. ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ స్కీమ్ (ఇసీఎంఎస్) కింద 5వ విడత అనుమతుల మంజూరు కార్యక్రమంలో మంత్రి – పరిశ్రమ ప్రతినిధుల్ని ఉద్దేశించి మాట్లాడారు. దేశంలో ఎలక్ట్రానిక్స్ తయారీలో స్థానిక విలువను పెంచడం, కీలక కాంపోనెంట్ల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం, అధునాతన తయారీ సామర్థ్యాల్ని అభివృద్ధి చేయడం ఈ ఇసీఎంఎస్ పథకం ప్రధాన లక్ష్యాలు.

దేశ ఎలక్ట్రానిక్స్ తయారీ వ్యవస్థ గతంతో పోలిస్తే గణనీయంగా విస్తరించిందని ఈ సందర్భంగా అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. ఎన్‌క్లోజర్లు, రిలేలు, ఆప్టికల్ ట్రాన్స్‌సీవర్స్, ఆనోడ్ మెటీరియల్ రంగాల్లో భారత్ 100 శాతం స్వదేశీ సామర్థ్యాన్ని సాధించిందని, వాటిని ఇంకా ఇతర దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి చేరుకుందని తెలిపారు. ముఖ్యంగా తయారీ రంగానికి ప్రధాన కేంద్రంగా ఉన్న చైనాకు కూడా భారత్ నుంచి పీసీబీల (ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్స్) ఎగుమతులు ప్రారంభం కావడం అభినందించదగిన



విషయమని కొనియాడారు. అశ్విని వైష్ణవ్ వెల్లడించిన వివరాల ప్రకారం, లామినేట్లలో 80 శాతం డిమాండ్‌ను స్వదేశీ తయారీ ద్వారానే భారత్ తీర్చుకుంటోంది. ప్రస్తుత విస్తరణతో త్వరలోనే ఇందులోనూ 100 శాతం ఆత్మనిర్భరత సాధించనున్నాం. ఆప్టికల్ కనెక్టర్లకు సంబంధించి దేశీయ డిమాండ్‌లో 75 శాతం సాధించాం. గతంలో భారత్‌లో అసలు తయారు చేయలేని స్థితి నుంచి ప్రస్తుతం దేశ అవసరాల్లో 60 శాతం లిథియన్ అయాన్ సెల్స్‌ను దేశీయంగా తీర్చే స్థాయికి భారత్ చేరుకుంది. ఇతర కాంపోనెంట్ల విషయానికి వస్తే ట్రాన్స్‌డ్యూసర్లలో 55 శాతం, ఎలక్ట్రానిక్స్‌కు అవసరమైన పర్మనెంట్ మ్యాగ్నెట్లలో 40 శాతం, కెపాసిటర్లలో 20 శాతం దేశీయ సామర్థ్యం సాధించినట్లు కేంద్ర మంత్రి వివరించారు.

### 106 ప్రాజెక్టులు– 74 వేలకుపైగా ఉద్యోగాలు

విడిభాగాలు, ముడి సరకుల తర్వాత ఎలక్ట్రానిక్స్ రంగానికి అవసరమయ్యే 'క్యాపిటల్ ఎక్విప్‌మెంట్ (యంత్రాలు, తయారీ పరికరాలు)' స్వదేశంలోనే తయారు చేయడం తదుపరి లక్ష్యమని మంత్రి అశ్విని వైష్ణవ్ నొక్కిచెప్పారు. సోమవారం రోజు దేశీయ క్యాపిటల్ ఎక్విప్‌మెంట్ తయారీకి సంబంధించి 2 కంపెనీలకు ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాల పథకం ఇసీఎంఎస్ కింద కేంద్రం తాజాగా రూ. 7877 కోట్లతో 31 కొత్త ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. దీంతో ఇప్పటివరకు ఆమోదం పొందిన ప్రాజెక్టుల సంఖ్య 106కు చేరగా, వీటి మొత్తం పెట్టుబడులు రూ. 69 వేల కోట్లు దాటాయి. వీటిల్లో 38 ప్రాజెక్టులు ఇప్పటికే ఉత్పత్తిని ప్రారంభించాయని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. మరో 16 నిర్మాణంలో ఉన్నాయని మంత్రి స్పష్టం చేశారు. ఇక దీని ద్వారా ఇప్పటివరకు 74 వేల ప్రత్యక్ష ఉద్యోగాలు, దాదాపు 2.5 లక్షల పరోక్ష ఉద్యోగాలు లభించాయని తెలిపారు.

### పరిశ్రమ ముందు 4 ప్రధాన లక్ష్యాలు

భారత ఎలక్ట్రానిక్స్ రంగాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లేందుకు పరిశ్రమ అత్యవసరంగా దృష్టి పెట్టాల్సిన నాలుగు ప్రధాన అంశాలను మంత్రి అశ్విని వైష్ణవ్ వివరించారు. ఆయన ప్రకారం, ముందుగా కేవలం అసెంబ్లింగ్ మాత్రమే కాకుండా, స్పెషలైజ్డ్ డిజైనింగ్ సామర్థ్యాలను గణనీయంగా పెంచుకోవాలి. రెండోది పూర్తి స్థాయి దేశీయ సప్లై చెయిన్‌ను నిర్మించడం. ఇక్కడ ప్రతి చిన్న విడిభాగం వరకు భారతదేశంలోనే తయారు చేయాలి. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు నాణ్యతలో రాజీ పడని సంస్కృతిని పెంపొందించుకోవాలి. తయారీ రంగంలో ప్రతిభ కలిగిన కార్మికుల కొరత రాకుండా శిక్షణా కార్యక్రమాల్ని 10 రెట్లు పెంచాలి.

# పంద్రాగస్టు వేళ భారీ ఐఎస్ఐ నెట్‌వర్క్‌ను తుడిచిపెట్టాం

ఉగ్రవాదంపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. టెర్రరిజం పట్ల భారత్ 'జీరో టాలరెన్స్' విధానాన్ని పాటిస్తూ 14 రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలలో సమన్వయంతో నిర్వహించిన ఆపరేషన్లలో దేశ భద్రతా సంస్థలు స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే ఐఎస్ఐ మద్దతు గల, పాక్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్ర సంస్థ షహజాద్ భట్టి నెట్‌వర్క్‌ను నాశనం చేసినట్లు వెల్లడించారు. షహజాద్ భట్టి నెట్‌వర్క్‌కు చెందిన 200 మందికి పైగా ఆపరేటివ్‌లను అరెస్టు చేశామని పేర్కొన్నారు. తద్వారా విధ్వంసకర దాడుల ప్రణాళికలను భగ్నం చేశామని స్పష్టం చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో అమిత్ షా పోస్ట్ పెట్టారు.

"దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు మోదీ సర్కార్ 200 మందికి పైగా షహజాద్ భట్టి నెట్‌వర్క్ ఆపరేటివ్‌లను అరెస్టు చేసింది. ఈ క్రమంలో ఐఎస్ఐ మద్దతుగల ఉగ్ర సంస్థ షహజాద్ భట్టి నెట్‌వర్క్‌ను నాశనం చేసింది. విధ్వంసక దాడులకు షహజాద్ భట్టి నెట్‌వర్క్ వేసిన ప్రణాళికలను భగ్నం చేసింది. ఉగ్రవాదం పట్ల భారత్‌కు ఉన్న జీరో టాలరెన్స్‌కు ఇదొక అద్భుతమైన ఉదాహరణగా నిలుస్తుంది. భారత భద్రతా దళాలు 14 రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలలో సమన్వయంతో కూడిన ఆపరేషన్లను ప్రారంభించి షహజాద్ భట్టి నెట్‌వర్క్‌ను చిన్నాభిన్నం చేశాయి. ఐఎస్ఐ నిధులతో నడిచే ఈ సంస్థ నుంచి ఐఈడీలు, పాక్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ గుర్తులున్న గ్రెనేడ్లు, పిస్టల్స్, తూటాలు, గూఢచర్యానికి ఉపయోగించే సీసీటీవీ కెమెరాలతో సహా భారీ మొత్తంలో సామగ్రిని స్వాధీనం చేసుకున్నాయి. షహజాద్ భట్టి నెట్‌వర్క్



అనేక ఉగ్రవాద కార్యకలాపాలలో పాలుపంచుకుంది" అని అమిత్ షా పేర్కొన్నారు.

### కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ప్రకారం

పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఐఎస్ఐ మద్దతు గల ఉగ్ర సంస్థ షహజాద్ భట్టి నెట్‌వర్క్‌కు దేశంలో జరిగిన గ్రనేడ్, ఐఈడీ, పెట్రోల్ బాంబు దాడులు, లక్షిత హత్యలతో సంబంధం ఉంది. పోలీసులు, రక్షణ, మతపరమైన ప్రదేశాల్లో రెక్కీ నిర్వహించడానికి, గూఢచర్యం కోసం సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడానికి స్థానిక మధ్యవర్తులకు ఈ నెట్‌వర్క్ డబ్బు ఇస్తోంది. చట్టవిరుద్ధ కార్యకలాపాల నివారణ (ఉపా) చట్టం, భారతీయ న్యాయ సంహితలోని పలు సెక్షన్ల కింద షహజాద్ భట్టి గ్యాంగ్‌పై 80కి పైగా ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. సీమాంతర ఉగ్రవాదం పట్ల దేశ జీరో టాలరెన్స్ విధానంలో భాగంగా 14 రాష్ట్రాల్లో ఈ నెట్‌వర్క్‌కు చెందిన 253 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఉత్తర్‌ప్రదేశ్ (62), హరియాణా (52), దిల్లీ (51), పంజాబ్ (44), రాజస్థాన్ (15), మహారాష్ట్ర (8), ఉత్తరాఖండ్ (5), కర్ణాటక, గుజరాత్, బిహార్‌లో చెరో ముగ్గురు, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్, జమ్మూకశ్మీర్, కేరళలో చెరో ఇద్దరు భట్టి నెట్‌వర్క్ ఆరరేటివ్‌లను అరెస్ట్ చేశారు.

### గ్యాంగ్‌స్టర్ టు టెర్రరిస్ట్

పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రవాది షహజాద్ భట్టికి సంబంధించిన మూడు ఉగ్రవాద గ్యాంగ్‌స్టర్ నెట్‌వర్క్ కేసులకు సంబంధించి ఎన్ఐఏ ఇటీవలే పంజాబ్, హరియాణాలలో 18 చోట్ల సోదాలు చేపట్టింది. ఉగ్ర కార్యకలాపాలపై సమాచారాన్ని సేకరించేందుకు కొంత మందిని అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేపట్టింది. ఈ మూడు కేసుల్లో ఎన్ఐఏ నిఘాలో ఉన్న వ్యక్తుల కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లు, ఆర్థిక లావాదేవీలు, కార్యకలాపాలకు సంబంధించిన సమాచారంతో పాటు, పలు డిజిటల్ డివైజ్‌లు, పత్రాలను కూడా ఎన్ఐఏ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సరిహద్దుల అవతల జరుగుతున్న భారీ కుట్రను ఛేదించేందుకు సోదాల సమయంలో సేకరించిన సమాచారం, సాక్ష్యాలను ఫోరెన్సిక్, సాంకేతిక పరీక్షల కోసం పంపారు. గ్యాంగ్‌స్టర్ నుంచి ఉగ్రవాదిగా మారిన షహజాద్ భట్టి నడుపుతున్న నెట్‌వర్క్ వెనుక ఉన్న భారీ కుట్రను ఛేదించే లక్ష్యంతో సాగుతున్న దర్యాప్తులో భాగంగా తదుపరి విచారణ కోసం కొందరు వ్యక్తులకు నోటీసులు జారీ చేసినట్లు ఎన్ఐఏ అధికారులు తెలిపారు.

# బీజేపీ నూతన జాతీయ కార్యవర్గం

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కొత్త జాతీయ టీమ్‌ను ప్రకటించింది. పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ నేతృత్వంలో పనిచేయనున్న కొత్త కార్యవర్గంలో అనుభవజ్ఞులతో పాటు యువ నాయకులకు ప్రాధాన్యం ఇచ్చారు. మహిళలకు కూడా గణనీయమైన ప్రాతినిధ్యం కల్పించారు. నబీన్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టి దాదాపు ఆరు నెలల తర్వాత కొత్త టీమ్‌ను ప్రకటించడం ప్రాధాన్యం సంతరించుకుంది. జాతీయ కార్యదర్శులుగా 16మందికి అవకాశం కల్పించగా, పురందేశ్వరి సహా 13మంది ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. అయితే ఈ టీమ్‌లో ఆంధ్రప్రదేశ్ నుంచి ఇద్దరికి చోటుదక్కగా, తెలంగాణ నుంచి ఒక్కరికి కూడా ప్రాతినిధ్యం లభించలేదు. జాతీయ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత వ్యవహారాలు)గా బీఎల్ సంతోష్ తన పదవిలోనే కొనసాగనున్నారు. అమేఠీ మాజీ ఎంపీ స్మృతి ఇరానీ, త్రిపుర మాజీ ముఖ్యమంత్రి బిప్లబ్ దేబ్, సునీల్ బన్సల్, వినోద్ తావ్డే, గజేంద్ర పటేల్, సతీశ్ పూనియా, హరీశ్ ద్వివేది, సంజయ్ భాటియాకు జాతీయ ప్రధాన కార్యదర్శులుగా కీల బాధ్యతలు అప్పగించారు.

### ఉపాధ్యక్షుల్లో ఆరుగురు మహిళలు

పార్టీలో కీలకమైన జాతీయ ఉపాధ్యక్ష పదవులకు పలువురు సీనియర్ నేతలను నియమించారు. మాజీ రాజస్థాన్ ముఖ్యమంత్రి వసుంధర రాజే, మాజీ ఉత్తరాఖండ్ సీఎం తీరథ్ సింగ్ రావత్, రామ్ మాధవ్, బైజయంత్ జయ్ పాండా, ఆంధ్రప్రదేశ్?కు డీ పురందేశ్వరి, రేఖా వర్మ తదితరులకు ఈ బాధ్యతలు దక్కాయి. మొత్తం 13 మంది కొత్త జాతీయ ఉపాధ్యక్షుల్లో ఆరుగురు మహిళలు ఉండటం ప్రత్యేకంగా నిలిచింది. వర్షాబెన్ నరేంద్రభాయ్ దోషి, భారతి ప్రవీణ్ పవార్, మన్‌ప్రీత్ సింగ్ బాదల్, లాల్ సింగ్ ఆర్య, ప్రొఫెసర్ ఎం. నాగరాజ, ప్రొఫెసర్ తారిఖ్ మన్సూర్, మధుచంద్ర కర్ తదితరులు కూడా ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు.

### జాతీయ కార్యదర్శులుగా 16 మందికి చోటు



జాతీయ కార్యదర్శుల జాబితాలోనూ పలు రాష్ట్రాలకు ప్రాతినిధ్యం కల్పించారు. మధ్యప్రదేశ్ నుంచి కవితా పటిదార్, కేరళ నుంచి కె. సురేంద్రన్, ఉత్తర్‌ప్రదేశ్ నుంచి డాక్టర్ భోలా సింగ్, జార్ఖండ్ నుంచి ప్రదీప్ వర్మ, గుజరాత్ నుంచి జగదీశ్ ఇశ్వర్‌భాయ్ పటేల్ నియమితులయ్యారు. దిల్లీ నుంచి సందీప్ పాఠక్, స్వదేశ్ సింగ్, జై ప్రకాశ్, నాగాలాండ్ నుంచి ఫాంగ్నోన్ కొన్యాక్, ఉత్తర్‌ప్రదేశ్ నుంచి సంగీత యాదవ్, కేరళ నుంచి అనిల్ ఆంటోనీ, తమిళనాడు నుంచి ఎం. వెంకటేశన్, బంగాల్ నుంచి మనోజ్ టిగ్గా, బిహార్ నుంచి సిద్ధార్థ్ శంభు, అసోం నుంచి మృగాంక దేవ్ బర్మన్, గుజరాత్ నుంచి రోహన్ గుప్తాకు జాతీయ కార్యదర్శుల బాధ్యతలు అప్పగించారు.

### పీయూశ్ గోయల్‌కు మరోసారి

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు మరోసారి బీజేపీ జాతీయ కోశాధికారి బాధ్యతలు అప్పగించారు. పార్టీ ఆర్థిక వ్యవహారాలను ఆయన పర్యవేక్షించనున్నారు. రాజ్యసభ సభ్యుడు తరుణ్ చుగ్‌ను కేంద్ర కార్యాలయ ఇన్‌చార్జ్‌గా నియమించారు. గుజరాత్ ఎంపీ హేమాంగ్ జోషికి బీజేపీ యువమోర్చా బాధ్యతలు అప్పగించగా., ఛత్తీస్‌గఢ్‌కు చెందిన రూప్ కుమారి చౌధరీ మహిళా మోర్చాను పర్యవేక్షించనున్నారు.

### మీడియా, సోషల్ మీడియా టీమ్‌లోనూ మార్పులు

బీజేపీ మీడియా విభాగంలోనూ కీలక బాధ్యతలను ఖరారు చేసింది. లోక్‌సభ ఎంపీ అనిల్ బలూనీ మీడియా కన్వీనర్‌గా కొనసాగనున్నారు. మధ్యప్రదేశ్‌కు చెందిన ఆశిశ్ ఉషా అగర్వాల్, దిల్లీకి చెందిన ప్రదీప్ భండారీ, సిద్ధార్థ్ యాదవ్ కో–కన్వీనర్లుగా వ్యవహరించనున్నారు. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన దీపక్‌కు సోషల్ మీడియా కన్వీనర్ బాధ్యతలు అప్పగించారు. పార్టీ ప్రచార వ్యూహాల్లో సామాజిక మాధ్యమాల ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో ఈ నియామకం ప్రాధాన్యం సంతరించుకుంది.

### కొత్త టీమ్‌కు మోదీ అభినందనలు

ఇదిలా ఉండగా, బీజేపీ నూతన కార్యవర్గ సభ్యులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. బీజేపీని బలోపేతం చేయడంలోనూ, ప్రజా సేవపై దృష్టి సారించడంలోనూ ఈ కొత్త బృందం తమ వంతు ఉత్తమ కృషి చేస్తుందనే నమ్మకం ఉందని అన్నారు. అలాగే క్షేత్రస్థాయి ప్రజలతో అనుబంధాన్ని కలిగి ఉంటుందని ఎక్స్?లో పోస్ట్ చేశారు. ఇక నితిన్ నబీన్ కొత్త టీమ్‌కు ముందున్న అతిపెద్ద సవాలు 2027 అసెంబ్లీ ఎన్నికలే. ఉత్తర్‌ప్రదేశ్ సహా పలు కీలక రాష్ట్రాల్లో వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్నాయి. దీంతో ఆయా రాష్ట్రాల్లో పార్టీ బలాన్ని మరింత పెంచడం, సంస్థాగత వ్యవస్థను బలోపేతం చేయడం కొత్త టీమ్‌కు కీలకంగా మారనుంది.

## 2014 నుంచి నిర్వహించిన పరీక్షలన్నీ రద్దు

పరీక్షల అవకతవలపై విద్యార్థులు ఆందోళనలు చేస్తున్న నేపథ్యంలో ఝార్ఖండ్ ప్రభుత్వం సోమవారం సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో టీడీపీఎల్ సంస్థ 2014 నుంచి నిర్వహించిన పరీక్షలు అన్నింటినీ రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. అంతేకాదు, విద్యార్థుల ప్రయోజనాల కోసం కఠినమైన చట్టం తీసుకొస్తామని సీఎం హేమంత్ సోరెన్ వెల్లడించారు. టీఎస్ఆర్ డేటా ప్రాసెసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ (టీడీపీఎల్) సంస్థ 2014 నుంచి నిర్వహించిన అన్ని పరీక్షలు, ప్రకటించిన ఫలితాలు, ఎంపిక చేసిన అభ్యర్థుల లిస్టు సహా ఆ సంస్థకు సంబంధించిన ప్రతిదానినీ రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్? ప్రకటించారు. "2014 నుంచి ఇప్పటి వరకు జరిగిన అన్ని చిన్న, పెద్ద పొరపాట్లు అన్నింటిపై సమగ్రంగా విచారణ చేస్తాం. కేంద్ర ప్రభుత్వం ఎంఎండీఆర్ చట్టానికి చేసిన సవరణలపై చర్చించడానికి త్వరలో సమావేశమవుతాం. అవసరమైతే ఈ అంశంపై చర్చించడానికి ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలను కూడా నిర్వహిస్తాం" అని ఆయన పేర్కొన్నారు. సిట్?, సీఐడీ చేసిన దర్యాప్తులో అనేక దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయని ఈ సందర్భంగా సీఎం చెప్పారు. ప్రస్తుతం ఇంకా విచారణ కొనసాగుతున్నందున, ప్రతి విషయాన్ని బహిరంగా వెల్లడించడం సాధ్యం కాదని స్పష్టం చేశారు.

## అణు ప్రమాదంలో న్యాయమైన పరిహారం ఇవ్వకుండా ఆ చట్టం కోర్టులను నిరోధిస్తుందా?



అణు ప్రమాదం సంభవించినప్పుడు బాధితులకు సరైన, న్యాయమైన నష్టపరిహారాన్ని అందించకుండా దేశంలోని కోర్టులను శాంతి చట్టం నిరోధిస్తుందా లేదా అనే విషయాన్ని స్పష్టం చేయాలని సుప్రీం కోర్టు కేంద్రాన్ని కోరింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈమేరకు పరిమిత నోటీసులు జారీ చేసింది. అలాగే ఈ చట్టం కింద ఏర్పాటు చేసే నియంత్రణ మండలిలో సభ్యులను నియమించే ప్రక్రియలో ఎలాంటి ప్రయోజనాల సంఘర్షణ లేదనే విషయాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేయాలని ఆదేశించింది. మాజీ అధికారి ఈఏఎస్ శర్మ నేతృత్వంలోని ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలతో కూడిన పిటిషనర్ల బృందం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. శాంతి చట్టం– 2025 రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 19, 21 కింద ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తోందని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ బృందం తరఫున హాజరైన న్యాయవాదులు ప్రశాంత్ భూషణ్, నేహా రాఠీ వాదనలు వినిపిస్తూ, ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ప్లాంట్ నిర్వాహకుల ఆర్థిక బాధ్యతపై ఈ చట్టం గరిష్ట పరిమితిని విధిస్తోందని వాదించారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పందిస్తూ, ఈ చట్టంపై ప్రజల్లో చాలా ఆందోళనలు, అపోహలు ఉన్నాయని అన్నారు. నిర్వాహకుల బాధ్యతపై పార్లమెంటు పరిమితి విధించినప్పటికీ, న్యాయమైన, సరైన నష్టపరిహారం ఇవ్వకుండా అది కోర్టును నిరోధించదని ఆయన స్పష్టం చేశారు. ప్రాజెక్టు నిర్వాహకులను ప్రోత్సహించడానికి, దేశంలోకి పెట్టుబడులను ఆకర్షించడానికి మాత్రమే పార్లమెంటు ఈ బిల్లును ఆమోదించిందని ఆయన గుర్తుచేశారు. అణుశక్తి కమిషన్ ఏర్పాటు చేసిన సెర్చ్?, ఎంపిక కమిటీ సిఫార్సుల మేరకు, శాంతి చట్టంలోని సెక్షన్ 17 (4) కింద అణుశక్తి నియంత్రణ సంస్థ (ఏఈఆర్‌బీ) సభ్యుల నియామకంపై తన వైఖరిని స్పష్టం చేయాలని ధర్మాసనం కేంద్రాన్ని కోరింది.

అయితే, ఈ నిబంధనల వల్ల నిర్వాహకులు భద్రతా ప్రమాణాల విషయంలో నిర్లక్ష్యం వహించే అవకాశం ఉందని పిటిషనర్ తరఫు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ న్యాయస్థానానికి వివరించారు. దేశంలోని అణు విద్యుత్ కేంద్రాలను నడపడానికి అణుశక్తి కమిషన్ బాధ్యత వహిస్తుందని, అది నియంత్రణ సంస్థకు సభ్యులను సిఫార్సు చేయలేదని, అలా చేయడం ప్రయోజనాల సంఘర్షణ అవుతుందని భూషణ్ అన్నారు.

2010 నాటి అణు విద్యుత్ బాధ్యత పౌర బాధ్యత చట్టం స్థానంలో వచ్చిన సస్టైనబుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా (౹ానూచీ×) చట్టం, ప్రైవేట్ కంపెనీలను పౌర అణు విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి అనుమతిస్తుంది. కానీ అణు విద్యుత్ ప్లాంట్‌లో ఏదైనా దురదృష్టకర ప్రమాదం జరిగినప్పుడు రూ. 3,000 కోట్లకు మించిన బాధ్యత నుంచి వాటికి మినహాయింపు ఇస్తుంది. ఈ చట్టంలోని వివిధ నిబంధనలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌లో లేవనెత్తిన అంశాలు "ఆర్థిక విధానానికి" సంబంధించినవని అత్యున్నత న్యాయస్థానం మే 19న పేర్కొంది.

ఇదిలా ఉండగా, అణు నష్టం కోసం బీమా పాలసీ, ఆర్థిక భద్రత లేదా రెండింటిని నిర్వహించాలని అణు మంత్రిత్వ శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు సస్టైనబుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ (శాంతి) చట్టం 2025 డ్రాఫ్ట్ నియమాలను న్యూక్లియర్ ప్లాంట్ ఆపరేటర్లు పాటించాలని సూచించింది. సంబంధిత స్టోరేజీ పూల్ నుంచి ఇంధనాన్ని తొలగించే వరకు ఆర్థిక భద్రత అమలులో ఉండాలని కూడా ముసాయిదా నిబంధనలు పేర్కొంటున్నాయి. ముసాయిదా నిబంధనల ప్రకారం, కేంద్రం ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి, అణు నష్టం కోసం ఆపరేటర్ పౌర బాధ్యత, గరిష్ట పరిమితులను సమీక్షించడానికి నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేయాలి.

## పప్పుధాన్యాల రైతులకు గుడ్‌న్యూస్ దిగుబడి 15 శాతానికి పెంచేలా శాస్త్రవేత్తల కొత్త టెక్నిక్

పప్పుధాన్యాల సాగు చేసే రైతులకు శాస్త్రవేత్తలు శుభవార్తను అందించారు. తక్కువ ఖర్చుతో పంట దిగుబడిని పెంచే కొత్త టెక్నాలజీని ఉత్తర్‌ప్రదేశ్ కాన్పూర్‌లోని ఇండియన్ ఇన్?స్టిట్యూట్? ఆఫ్? పల్సెస్ రీసెర్చ్ (ఐఐపీఆర్) శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. రైజోబియం, ఫాస్ఫరస్?ను కరిగించే బ్యాక్టీరియా మిశ్రమాన్ని రూపొందించారు. దీనిని పొల్లాల్లో నేరుగా విత్తనాలను శుద్ధి చేయడానికి ఉపయోగించవచ్చు. దీని వల్ల పప్పుధాన్యాల దిగుబడిని 10 నుంచి 15 శాతం వరకు పెంచవచ్చని శాస్త్రవేత్తలు తెలిపారు. ఎరువుల కొరత, పెరుగుతున్న సాగు ఖర్చులతో రైతులు ఇబ్బందులు పడుతున్న సమయంలో ఈ పరిశోధన ప్రాధాన్యతను సంతరించుకుంది. వాతవరణంలో దాదాపు 79 శాతం నత్రజని ఉంటుంది. కానీ మొక్కలు దాన్ని నేరుగా వినియోగించుకోవలేవు. ఈ సమయంలో రైజోబియం వంటి ప్రయోజనకరమైన బ్యాక్టీరియా నత్రజనిని గ్రహించుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇవి మొక్కల వేర్లపై కణుపులు ఏర్పరిచి వాతావరణంలోని నత్రజనిని గ్రహించేలా చేస్తాయి. ఫలితంగా మొక్కల ఎదుగుదల మెరుగుపడుతుంది. అదేవిధంగా, ఫాస్ఫరస్ సోల్యూబిలైజింగ్ బ్యాక్టీరియా (పీఎస్?బీ) నేలలో ఉంటే భాస్వరాన్ని మొక్కలు సులభంగా గ్రహించే రూపంలోకి మార్చడంలో సహాయపడుతుంది. ఈ రెండు రకాల ప్రయోజనకరమైన బ్యాక్టీరియాను కలిపి వినియోగించడం వల్ల మొక్కల పెరుగుదల మరింత మెరుగుపడుతుందని శాస్త్రవేత్తలు గుర్తించారు.

'దిగుబడి 10–15 శాతం పెరగొచ్చు'

రైబోబియం, ఫాస్ఫరస్ కరిగించే బ్యాక్టీరియా కలిసి పనిచేయడం వల్ల మొక్కల ఎదుగుదల గణనీయంగా మెరుగవుతుందని చంద్రశేఖర్ ఆజాద్ యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ టెక్నాలజీకి చెందిన శాస్త్రవేత్త డాక్టర్ అఖిలేశ్ మిశ్రా తెలిపారు.

# బద్వేలు రూరల్ నియోజకవర్గంగా పోరుమామిళ్ల

**వచ్చే ఎన్నికల నాటికి బద్వేలు అసెంబ్లీ జనరల్ కానుందా ?**
**గత 25 సంవత్సరాలుగా ఎస్సీ రిజర్వ్ ఉన్న బద్వేలు**
**పార్లమెంట్ కేంద్రంగా ప్రొద్దుటూరు**




**బద్వేలు** ఇప్పటివరకు ఏడు మండలాలతో కలిసి ఉన్న బద్వేలు నియోజవర్గం పునర్ విభజన తో ప్రత్యేకంగా బద్వేలు రూరల్ పేరుతో పోరుమామిళ్ల కేంద్రంగా మరో నియోజకవర్గం ఏర్పాటు అయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. బద్వేల్ నియోజకవర్గం లో బద్వేలు పోరుమామిళ్ల కలసపాడు అట్లూరు బి కోడూరు కాశినాయన గోపవరం మండలాలు ఉన్నాయి. ఇప్పుడు పోరుమామిళ్ల కేంద్రంగా బద్వేల్ ఏర్పాటు కానున్నట్లు సమాచారం. రాజకీయ విశ్లేషకులు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి కడప జిల్లాలో ప్రస్తుతం 10 అసెంబ్లీ నియోజకవర్గాలు కడప రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇప్పుడు అసెంబ్లీ స్థానాల సంఖ్య 15 కు పెరగవచ్చని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. అందులో పోరుమామిళ్ల ఎర్రగుంట్ల లక్కిరెడ్డిపల్లె కడప గ్రామీణ నియోజకవర్గంతో పాటు మరో నియోజకవర్గం ఏర్పాటు అయ్యే అవకాశం ఉంది. బద్వేలు రూరల్ నియోజకవర్గ పోరుమామిళ్ల కేంద్రంగా ఏర్పాటు అయ్యే పోరుమామిళ్ల మండలం బి కోడూరు కాశి నాయన కలసపాడు మండలాలతోపాటు మైదుకూరు నియోజకవర్గం లోని బ్రహ్మంగారి మఠం మండలం కూడా కలిసే అవకాశం ఉంది. ఇక బద్వేలు నియోజకవర్గం లో బద్వేలు గోపవరం అట్లూరు మండలాలు ఉండనున్నాయి. నియోజకవర్గ విభజనపై ఆశావాహులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. గత 25 సంవత్సరాలుగా బద్వేల్ అసెంబ్లీ రిజర్వు స్థానంగా ఉంది విభజన జరిగితే బద్వేల్ అసెంబ్లీ జనరల్ అవుతుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు పార్లమెంట్ కేంద్రంగా ప్రొద్దుటూరు పార్లమెంటు అసెంబ్లీ స్థానాలు పెంచాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో కడప జిల్లాలోని రాజకీయ ఉత్సాహవంతుల్లో ఎక్కడలేని విధంగా పరుగులు పెట్టిస్తుంది. ప్రస్తుతం కడప జిల్లాలో పులివెందుల జమ్మలమడుగు బద్వేలు కడప ప్రొద్దుటూరు మైదుకూరు కమలాపురం ఉన్నాయి. తాజా నిర్ణయం ప్రకారం రాష్ట్రంలో అసెంబ్లీ సీట్లు పెంపు దమాషా ప్రకారం చూస్తే రెండు నుంచి మూడు అసెంబ్లీ స్థానాలు పెరిగే అవకాశం ఉంది తాజా నిర్ణయం ప్రకారం ఎర్రగుంట్ల కడప గ్రామీణ పోరుమామిళ్ల కొత్త నియోజకవర్గాలు రానున్నాయి. 1.50 లక్షలు ఓట్లు ఉండేలా కొత్త నియోజకవర్గాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదన ఉంది. దీంతో కడప కడప గ్రామీణ నియోజకవర్గాలు ఏర్పాటు అవకాశాలు ఉన్నాయి. అవసరమైతే సిద్ధవటం మండలాన్ని కడప గ్రామీణ నియోజకవర్గంలో కలిపే అవకాశం ఉంది. ప్రతిపాదిత, ఎర్రగుంట్ల నియోజకవర్గం కింద ఎర్రగుంట్ల ముదునూరు వీరుపు నాయుడు పల్లె తొండూరు కొండాపురం సింహాద్రిపురం మండలాలను చేర్చే అవకాశం ఉంది. మూడోది ఏర్పాటు చేస్తే బద్వేలు మైదుకూరు పొద్దుటూరు నుంచి అవకాశం ఉంది పోరుమామిళ్ల పొద్దుటూరు గ్రామీణ నియోజకవర్గాలు ఏర్పాటు అయ్యే అవకాశాలు లేకపోలేదు. రాష్ట్రంలో పెరిగే పార్లమెంట్ స్థానాలను పరిగణలోకి తీసుకుంటే కడప జిల్లా నుంచి ఒక నియోజకవర్గానికి అవకాశం ఉంది. పట్టణ ప్రాథమిక జనాభా ఓట్ల సంఖ్యను బట్టి ప్రొద్దుటూరు పార్లమెంటు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇప్పటికే జిల్లాలో కడప కింద కడప రాజంపేట ప్రతిపాదిత కడప గ్రామీణ కమలాపురం బద్వేలు నియోజకవర్గాలు వచ్చే వీలు ఉంది. ప్రొద్దుటూరు పార్లమెంట్ పరిధిలోకి పులివెందుల ప్రతిపాదిత ఎర్రగుంట్ల మైదుకూరు జమ్మలమడుగు పొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గాలు వచ్చే అవకాశం ఉంది. విభజన జరిగితే పెరిగే స్థానాల్లో తమ అదృష్టం ఎలా ఉందో చూసుకోవచ్చు అనిప్రధాన పార్టీలకు చెందిన వారు ఎంతో ఆశపడుతున్నారు.

## గిరిజన పీహెచ్‌సీని సందర్శించిన ఐటీడీఏ ప్రోగ్రాం అధికారి

**కొత్తపల్లి,** : ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పి.వి.ఎస్. నాయుడు ఆదేశాల మేరకు ఐటీడీఏ ప్రోగ్రాం అధికారి బి. పరమేశ్వర్ కొత్తపల్లి, గోకవరం గిరిజన పీహెచ్‌సీతో పాటు యెర్రమటం చెంచు గూడెం, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి వైద్య సేవలను సమీక్షించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ పనితీరు, ఓపీ సేవలు, తల్లి?బిడ్డ ఆరోగ్యం, గర్భిణీలకు అందుతున్న సేవలు, టీకాలు, జ్వరాలు, అంటువ్యాధులు, ప్రయోగశాల పరీక్షలు, రక్తపోటు, మధుమేహం, మందుల లభ్యత తదితర అంశాలకు సంబంధించిన రికార్డులు, నివేదికలను పరిశీలించారు. చెంచు గూడేల్లో ఉచిత వైద్య శిబిరాలుకొత్తపల్లి, శివపురం, యెర్రమటం చెంచు గూడేల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. యెర్రమటం చెంచు గూడెంలో జరిగిన వైద్య శిబిరానికి 55 మంది, కొత్తపల్లి గూడెంలో 60 మంది హాజరయ్యారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, రక్తపోటు, మధుమేహం, జ్వరంతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి పూర్తి రక్త పరీక్షలు, మలేరియా, టైఫాయిడ్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కాలానుగుణ వ్యాధుల నివారణ, పరిశుభ్రత, పోషకాహారం, సకాలంలో వైద్య సేవలు పొందడంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ ద్వీపా నాగవేణి, గులాబ్జా, డాక్టర్ హకీమ్ రషీద్, డాక్టర్ సుష్మా సాయి, ప్రజారోగ్య విస్తరణ వైద్యాధికారి రాఘవేంద్ర, ల్యాబ్ టెక్నీషియన్ శివ, ఏఎన్ఎంలు నిర్మల జయమణి, శాంతమ్మ, ఆశా కార్యకర్తలు, మెయిల్ హెల్త్ అసిస్టెంట్ శ్రీరామ్ నాయక్ పాల్గొన్నారు. డాక్టర్ హకీమ్ రషీద్ మాట్లాడుతూ యెర్రమటం, జనాల గూడెం ప్రాంతాల్లోని గర్భిణీలను క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ అవసరమైన పరీక్షలు, చికిత్స, తదుపరి వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఐటీడీఏ ప్రోగ్రాం అధికారి శ్రీ బి. పరమేశ్వర్ వైద్య సిబ్బంది సేవలను అభినందించారు. గిరిజన పీహెచ్‌సీలో ప్రైవేట్ ఆసుపత్రులకు సమానంగా నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. రికార్డుల నిర్వహణ, నిరంతర పర్యవేక్షణ, తదుపరి చికిత్సపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వైద్య సిబ్బందికి సూచించారు.

## 85% సబ్సిడీతో గొర్రెలకు, మేకలకు పశు భీమా :-పి.భాస్కర్ (పశువైద్యాధికారి)

**పాములపాడు** 2026 –27 సంవత్సరానికి సంబంధించి పాములపాడు మండలానికి 220 జీవాలకు భీమా లక్ష్యం నిర్దేశించడమైనదని పశువైద్యాధికారి డాక్టర్ పి.భాస్కర్ మీడియా సమావేశంలో తెలిపారు. పాములపాడు మండలంలోని, గొర్రెల, మేకల పెంపకం దారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పశువైద్యాధికారి డాక్టర్ పి.భాస్కర్ కోరారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి డాక్టర్ పి.భాస్కర్ మాట్లాడుతూ వివరాలకు సమీపంలోని, రైతు సేవా కేంద్రంలోని అనీమల్ హస్బెం డ్రి అసిస్టెంట్ , స్థానిక పశువైద్యాధికారిని సమర్పించాలన్నారు. పెంపకం దారులు 6 నెలలు దాటిన గొర్రెలకు, మేకలకు భీమా చేయించాలన్నారు. 1 సంవత్సరము రూ"లు 6,000/– భీమా వర్తించుట కొరకు చెల్లించవలసిన ప్రీమియం 180 రూపాయలు కాగా, ప్రభుత్వ సబ్సిడీ రూ 153 పోను లబ్దిదారుడు కేవలం 27 రూపాయలు చెల్లిస్తే సరిపోతుందనీ అన్నారు. ప్రతి గొర్రె, మేక కి తప్పని సరిగా చెవి పోగు / ట్యాగ్ వేయించాలన్నారు. ఎప్పుడైనా చెవి పోగు / ట్యాగ్ పడిపోతే వెంటనే పశువైద్య సిబ్బంది చేత కొత్త ట్యాగ్ వేయించాలనీ అన్నారు. ట్యాగ్ లేనిచో భీమా వర్తించదనీ అన్నారు. ఈ కార్యక్రమంలోసిబ్బంది తిరుమలేష్, కవిత, పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు తెలుసుకున్న ఎర్రకోట రాజీవ్ రెడ్డి

**నందవరం** మండలం, గురజాల గ్రామం నమస్తే ఎమ్మిగనూరు ? ప్రజా సమస్యలపై పోరుబాట కార్యక్రమంలో భాగంగా నందవరం మండలం గురజాల గ్రామంలో 11వ రోజు కార్యక్రమానికి ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్త ఎర్రకోట రాజీవ్ రెడ్డి శ్రీకారం చుట్టారు. గ్రామానికి చేరుకున్న రాజీవ్ రెడ్డి గ్రామ నాయకులు నరసింహారెడ్డి, గ్రామ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వీరస్వామి, కురువ నరసింహులు, జాను తదితరుల ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. శాలువాతో సన్మానించి, పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజలు, రైతులు, నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. అనంతరం రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ కూటమి ప్రభుత్వం ప్రకటించిన 'సూపర్ సిక్స్' హామీలు అమలయ్యాయా? ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని రాజీవ్ రెడ్డి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బీసీ సోదరులు తమ సమస్యలను రాజీవ్ రెడ్డి గారి దృష్టికి తీసుకువచ్చారు. బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క పెన్షన్ కూడా ఇవ్వలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చాంద్ భాషా గురజాల గ్రామస్తులు రాజారెడ్డి, పెద్ద నరసింహులు, హనుమంతు యువసేన సభ్యులు ఎం వీరేష్ మహేష్ నాగేంద్ర,రాముడు, రామకేసు, సురేష్, ని.బీముడు, కురువ రాముడు, తదితరులు..

## బీజేపీ అన్నమయ్య జిల్లా కార్యదర్శిగా నిర్మల్ కుమార్

**రాయచోటి :** భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ అన్నమయ్య జిల్లా బీజేపీ అధ్యక్షులు పులి నరేంద్ర కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు నూతన జిల్లా కమిటీని సోమవారం ప్రకటించారు. ఈ సందర్భంగా నిర్మల్ కుమార్ బీజేపీ అన్నమయ్య జిల్లా కార్యదర్శిగా నియమించారు. జిల్లా కార్యదర్శిగా తనను నియమించినందుకు రాష్ట్ర పార్టీ నాయకత్వానికి, అన్నమయ్య జిల్లా పార్టీ నాయకత్వానికి నిర్మల్ కుమార్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఈ బాధ్యత లభించేందుకు సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, బీజేపీ సిద్ధాంతాలు, ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తానని నిర్మల్ కుమార్ తెలిపారు. అలాగే నూతనంగా ఎన్నికైన అన్నమయ్య జిల్లా బీజేపీ కమిటీ సభ్యులందరికీ రాయచోటి బీజేపీ నాయకుల తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలో బీజేపీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

## తుంగభద్ర నది ఎండిపోవడంపై కూటమి ప్రభుత్వం తీరును ఎండగట్టిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు ఇంచార్జ్ రాజీవ్ రెడ్డి

**తుంగభద్ర జలాల కోసం రైతుల ఆవేదన**

**నందవరం** మండల పరిధిలోని గురజాల గ్రామంలో తుంగభద్ర నదిలో నీరు పూర్తిగా ఎండిపోయి, తాగు,సాగునీరు అందక రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు ఇంచార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నదిలో కనీసం ప్రవహించే నీరు కూడా కనిపించకుండా పోయిందని పాడి పశువులకు సైతం నది తీరంలో తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని గ్రామస్తులు, రాజీవ్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు తుంగభద్ర పరివాహక ప్రాంతాల్లో నీటి మట్టాలు పూర్తిగా పడిపోయి కనీసం ప్రవాహపు జాడ కూడా లేకపోయినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని రాజీవ్ రెడ్డి విమర్శించారు. తుంగభద్ర నది తీర ప్రాంత రైతులు తమ ప్రధాన సమస్యను రాజీవ్ రెడ్డి గారి దృష్టికి తీసుకువచ్చారు. తుంగభద్ర నది నుంచి నీరు వస్తుందనే నమ్మకంతో పంటలు సాగు చేశామని, వరి నాట్లు పూర్తయిన తర్వాత నీరు అందక పొలాలు బీటలు వారుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తుంగభద్ర జలాశయంలో నీరు ఉన్నప్పటికీ దిగువ ప్రాంతమైన రాయలసీమకు,నది తీర ప్రాంతాలకు సాగునీరు విడుదల చేయకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని రైతులు వాపోయారు. తమ కష్టాలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని, ప్రభుత్వం వెంటనే స్పందించి తుంగభద్ర జలాలను రాయలసీమ రైతులకు అందించాలని కోరారు. సాగునీరు అందక ఆయకట్టు రైతుల పంటలు ఎండిపోతున్నాయని, రైతన్నలు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నా కూటమి ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. ఇసుక రీచ్‌ల పేరుతో దోపిడీ నదిలో చుక్క నీరు లేక ప్రజలు తాగునీటి కోసం అల్లాడుతుంటే, మరోవైపు ఇసుక రీచ్‌ల పేరుతో నదిని మరింతగా దోచుకుంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

## చేనులకు హంద్రీనీవా నీళ్ల నిలిపివేత:

**తీవ్ర ఆగ్రహంలో రైతన్నలు**
**అధికారుల తీరుపై మండిపడుతున్న అన్నదాతలు**
**పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన**

**పత్తికొండ** పత్తికొండ మండలం హోసూరు గ్రామం లో పంట పొలాలకు జీవనాధారమైన హంద్రీనీవా కాలువల నుంచి చేనులకు నీటిని కట్టకుండా అధికారులు ఆంక్షలు విధించడంపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ పొలాలకు నీరు పారించుకోవడానికి వెళ్తుంటే అధికారులు అడ్డుకుంటున్నారని, దీనివల్ల కంటికి రెప్పలా కాపాడుకుంటున్న పంటలు ఎండిపోయే ప్రమాదం ఏర్పడిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ?పంటలు ఎండిపోతున్నా పట్టవా??రాత్రింబవళ్లు కష్టపడి వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పంటలు సాగు చేశామని, ఇప్పుడు కీలక సమయంలో నీళ్లు ఇవ్వకపోతే తాము తీవ్రంగా నష్టపోతామని రైతులు వాపోతున్నారు. తమ కళ్లముందే చేన్లు ఎండిపోతుంటే అధికారులు మాత్రం ఏమాత్రం కనికరం లేకుండా ప్రవర్తిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ?అధికారుల వైఖరిపై విమర్శలు ?నీటి వినియోగంపై అధికారులు కఠిన ఆంక్షలు విధించడం, కాలువల వద్ద కాపలా ఉండి నీటిని మళ్లించకుండా అడ్డుకోవడంపై స్థానిక హోసూర్ రైతు, బనగాని శ్రీనివాసులు, మండిపడుతున్నాయి. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి వెంటనే రైతుల ఇబ్బందులను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. ?"సాగునీరు అందక పంట ఎండిపోతే మేము అప్పుల పాలవుతాం. అధికారులు వెంటనే స్పందించి చేనులకు నీటిని విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన బాట పడతాం."బాధిత రైతులు ?రైతుల ప్రధాన డిమాండ్లు: ?హంద్రీనీవా కాలువల నుంచి పంట పొలాలకు నీటిని తక్షణమే విడుదల చేయాలి.?చేనులకు నీళ్లు కట్టకుండా అడ్డుకుంటున్న అధికారుల తీరుపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి.?చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలి. ?వెంటనే అధికారులు స్పందించి తమ పంటలను కాపాడాలని, హోసూర్ గ్రామ రైతులు తదితరులు కోరుతున్నారు

## అచ్చెన్న Vs బొత్స

-మొదటిపేజీ తరువాయి

నెలకొంది. విపక్ష నేత బొత్స సత్యనారాయణపై మంత్రి అచ్చెన్నాయుడు వ్యాఖ్యలు సభలో దూమారం లేపాయి. ఇద్దరి మధ్యా జరిగిన వాగ్వాదం మండలిలో వేడిని పెంచింది. వైఎస్సార్సీపీ ఆందోళన వీడకపోవడంతో మండలిని ఛైర్మన్ మంగళవారానికి వాయిదా వేశారు.

**గందరగోళం- సభ వాయిదా**

మండలి కార్యక్రమాలు ప్రారంభం కాగానే వైఎస్సార్సీపీ సభ్యులు డీఎస్సీపై ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని మండలి ఛైర్మన్ మోషేను రాజు తిరస్కరించారు. దీంతో వైఎస్సార్సీపీ సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వారి ఆందోళనల మధ్యే ప్రశ్నోత్తరాలు కొనసాగించారు. కేవలం 2 ప్రశ్నలే జరిగాయి. వైఎస్సార్సీపీ సభ్యుల తీరుపై మంత్రులు మనోహర్, అచ్చెన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. సభను ఆర్డర్‌లో పెట్టాలని ఛైర్మన్‌ను కోరారు. అదే సమయంలో డీఎస్సీపై విచారణకు బొత్స డిమాండ్ చేశారు. మంత్రి అచ్చెన్న తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఎస్సీపై మాట్లాడే అర్హత వైఎస్సార్సీపీకి లేదన్నారు. బొత్సపైనా తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వైఎస్సార్సీపీ సభ్యులు నినాదాలు ఆపకపోవడంతో సభను కొద్దిసేపు వాయిదా వేశారు. సభ మళ్లీ ప్రారంభమయ్యాక బొత్సకు మంత్రి అచ్చెన్న క్షమాపణ చెప్పాలంటూ వైఎస్సార్సీపీ సభ్యులు నినదించారు. మంత్రి అచ్చెన్న వ్యాఖ్యలపై బొత్స అభ్యంతరం వ్యక్తం చేశారు. పని చేయటం చేతగానివారిని ఉద్దేశించి మాట్లాడే మాటనే తాను అన్నానని అందులో అసభ్యత లేదని అచ్చెన్న బదులిచ్చారు. వైఎస్సార్సీపీ సభ్యుల ఆందోళనతో సభను ఛైర్మన్ మరోసారి వాయిదా వేశారు.

విద్యుత్ చట్ట సవరణ బిల్లు: భోజన విరామం తర్వాత శాసనమండలి మళ్లీ సమావేశమైనప్పటికీ వైఎస్సార్సీపీ సభ్యులు నినాదాలు చేస్తూనే ఉన్నారు. విద్యుత్ చట్ట సవరణ బిల్లును సభలో పెట్టేందుకు ఛైర్మన్ అనుమతించారు. మంత్రి గొట్టిపాటి బిల్లును ప్రవేశపెట్టగా సభ ఆమోదం పొందింది. వెంటనే మండలిని వాయిదా వేస్తున్నట్లు ఛైర్మన్ ప్రకటించారు.

## ధైర్యం ఉంటే అసెంబ్లీకి రండి..

-మొదటిపేజీ తరువాయి

ప్రోత్సహించటం ద్వారా టెక్నాలజీలో ప్రపంచంలోనే అత్యుత్తమ మానవ వనరుల్ని తయారు చేశాం. విద్య రంగాన్ని తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ప్రోత్సహించింది. రెసిడెన్షియల్ పాఠశాల ద్వారా నాడు ఎన్టీఆర్ సంస్కరణలు తెచ్చారు. మహిళలకు ఉన్నత విద్యావకాశాలు కల్పించేందుకు మహిళా యూనివర్సిటీ ఏర్పాటు చేసింది మొదట ఎన్టీఆరే. నేను సీఎం అయిన తొలినాళ్లలోనే ఉమ్మడి రాష్ట్రంలో పాఠశాల లేకపోవటంపై తక్షణ చర్యలు తీసుకున్నాం. ప్రతీ కిలోమీటరుకు ఓ ప్రాథమిక పాఠశాల, ప్రతీ మండలానికి ఓ జూనియర్ కాలేజి, ఇంజనీరింగ్ కాలేజీ, జిల్లాకు మెడికల్ కాలేజిని ఏర్పాటు చేశాం. విద్యా ప్రమాణాలు పెంచితేనే అభివద్ధి సాధ్యం అవుతుంది. ఉపాధ్యాయుల నియామకాలు చేయని 2019--24 మధ్య ఉన్న పాలకులు విద్యారంగంపై డబ్బాలు కొట్టుకున్నారు. ఇప్పటి వరకూ 14 డీఎస్సీలు జరిగితే, టీడీపీ, ఎన్డీయే హయాంలో 11 డీఎస్సీల ద్వారా ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టాం. ఇంత వరకూ అవినీతి జరిగిందని ఒక్కరు కూడా ఫిర్యాదు చేయలేదని ముఖ్యమంత్రి అన్నారు. గత పాలకులు 5 ఏళ్ల పాటు ఒక్క టీచర్ నియామకాన్ని కూడా చేపట్టలేదు. మేం అధికారంలోకి వస్తూనే తొలి సంతకం చేసి మెగా డీఎస్సీతో 15,941 ఉద్యోగాలను భర్తీ చేశాం. కేవలం 148 రోజుల్లోనే ప్రక్రియ అంతా పారదర్శకంగా పూర్తి చేసి నియామకాలు పూర్తి చేశాం. టెట్, డీఎస్సీ నోటిఫికేషన్లు సహా హారిజాంటల్, వర్టికల్ రిజర్వేషన్ల ప్రక్రియను కట్టుదిట్టంగా చేపట్టాం. 13 సబ్జెక్టుల్లో 42 వేల ప్రశ్నల్ని ఎంపిక చేసి అత్యుత్తమ విధానంలో పరీక్ష నిర్వహించాం. 154 సెంటర్లలో పరీక్షలు సీబీటీ విధానంలో చేపట్టి ఫలితాలను కూడా పారదర్శకంగా విడుదల చేశాం. పూర్తి ప్రతిభ ప్రకారం 15,941 మందిని ఎంపిక చేసి నియామకాలు చేశాం అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## రాష్ట్రంలో మారిన యూడీఏల ముఖచిత్రం

-మొదటిపేజీ తరువాయి

(అనంతపురం పట్టణాభివృద్ధి సంస్థ)గా నామకరణం చేశారు.

మరోవైపు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పట్టణాభివృద్ధి సంస్థ ద్వారా పట్టణాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడనున్నాయి. రవాణా వ్యవస్థను అభివృద్ధి చేయడం, రహదారులు, వంతెనలు, ఫ్లైఓవర్ల నిర్మాణం, తాగునీరు, మురుగునీటి పారుదల, పారిశుద్ధ్యం మెరుగు తదితర విషయాలపై దృష్టి సారించనుంది. అందుకు అవసరమైన ప్రత్యేక నిధులను సర్కార్? మంజూరు చేయనుంది. అంతేకాక నగర ప్రాంతాల్లో ఉద్యానవనాలు అభివృద్ధి, పచ్చదనం పెంపొందించేందుకు ప్రత్యేక దృష్టి సారించనున్నారు.

**అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట**

ఇప్పటివరకు భవన నిర్మాణాలను ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు నిర్మించుకోవడం, గట్టిగా ప్రశ్నిస్తే అపరాధ రుసుంతో సరిచేసేవారు. ఇకపై పెద్ద భవన నిర్మాణాలు, లేఔట్ అనుమతులను పట్టణాభివృద్ధి సంస్థ ద్వారా అనుమతులు పొందాల్సి ఉంటుంది. తద్వారా పారదర్శకంగా, నియమ నిబంధనల ప్రకారం అనుమతులు జారీకానున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా జరిగే అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట పడనుంది. పట్టణాభివృద్ధి సంస్థల పునర్?వ్యవస్థీకరణ ప్రక్రియపై పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ ఓ ప్రకటన విడుదల చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులతో విస్తృతంగా చర్చించిన తర్వాతే ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ప్రస్తుత జిల్లా వ్యవస్థకు అనుగుణంగా, ప్రజలకు మరింత సౌకర్యవంతంగా ఉండేలా యూడీఏల నిర్మాణాన్ని ఆచరణాత్మకంగా మార్చామని స్పష్టంచేశారు. తాజా ఉత్తర్వులతో రాష్ట్రంలో పట్టణాభివృద్ధి పనులు మరింత వేగవంతం కానున్నాయని నారాయణ పేర్కొన్నారు.

## పోలీసు వాహనాల్లోనే గంజాయి

-మొదటిపేజీ తరువాయి

అసలు రాష్ట్రాన్ని ఎక్కడికి తీసుకెళ్తున్నారంటూ ప్రశ్నించిన జగన్.. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసు వ్యవస్థలోనే, అక్రమాలను అడ్డుకోవాల్సిన యంత్రాంగంతోనే అక్రమాలు చేయిస్తుంటే, వాటిలోనే అవినీతి చోటుచేసుకుంటే ప్రజలు ఎవరిని నమ్మాలి?. ఎవరికి ఫిర్యాదు చేయాలి?' అని ప్రశ్నించారు. ఈ మేరకు వైఎస్ జగన్ సోమవారం (ఆగస్టు 17) ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

'హే రామ్...! గంజాయి, మద్యం అక్రమ రవాణాను అరికట్టాల్సిన పోలీసుల వాహనంలోనే గంజాయి, మద్యం బాటిళ్లు కనిపిస్తే... రాష్ట్రంలో పరిస్థితులు ఎంత దారుణంగా దిగజారిపోయాయో చెప్పడానికి ఇంతకంటే సాక్ష్యం ఇంకేం కావాలి?

చంద్రబాబు.. అసలు రాష్ట్రాన్ని ఎక్కడికి తీసుకెళ్తున్నారు? ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసు వ్యవస్థలోనే, అక్రమాలను అడ్డుకోవాల్సిన యంత్రాంగంతోనే అక్రమాలు చేయిస్తుంటే, వాటిలోనే అవినీతి చోటుచేసుకుంటే ప్రజలు ఎవరిని నమ్మాలి? ఎవరికి ఫిర్యాదు చేయాలి?

ప్రకాశం జిల్లా, అద్దంకి మండలం, శంఖవరప్పాడు వద్ద జరిగిన దాన్ని ఏదో ఒక్క ఘటనగా కొట్టిపారేయలేం. రెండేళ్లుగా వ్యవస్థలను ప్రజలకోసం కాకుండా రాజకీయ కక్షసాధింపులకు, ప్రత్యర్థుల గొంతు నొక్కడానికి, మీ రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేయడానికి, మీ ఎమ్మెల్యేలతో కలిసి కలెక్షన్లు తెచ్చిపెట్టుకోవడానికి, వాడుకున్న ఫలితమే ఈ పతనం. వ్యవస్థలను రాజకీయ ప్రయోజనాలకు, మీ కలెక్షన్లకు వాడుకుంటే చివరకు అవి ఎంతగా భ్రష్టుపడతాయో ఈ ఘటన కళ్లకు కడుతోంది.

ఈనేపథ్యంలో, ఇద్దరు ఎస్సైలు ప్రయాణిస్తున్న కారు, తాగిన మత్తులో ఉన్న డ్రైవర్ ఒక ఆటోను ఢీకొట్టడం, ఆటోలో ఉన్నవాళ్లు తీవ్రంగా గాయపడ్డం, యాక్సిడెంట్ అయిన తర్వాత ఆ కారును చుట్టుముట్టడం, ఆ కారులో ఉన్న ఇద్దరు ఎస్సైలు మత్తులో ఉన్న పరిస్థితిలో ఉండడం, ఆ కార్ డిక్కీలో గంజాయి, మద్యం, పోలీస్ యూనిఫాం దొరకడం, చివరకు అక్కడున్న ప్రజలే జర్నలిస్టులుగా మారి, జరిగిన ఘటనను వీడియో తీసి వాస్తవాలను ప్రజల ముందుంచే ప్రయత్నం చేస్తే, "వీడియోలు తీయొద్దు, కేసులు పెడతాం" అని అక్కడకు చేరుకున్న మరో సీఐ, బెదిరిస్తున్నారంటే మీ పాలనలో పరిస్థితి ఏ స్థాయికి చేరిందో అర్థమవుతోంది. నిజాన్ని బయటపెట్టడమే నేరమా? ప్రశ్నించడమే తప్పా? ఈ ఇద్దరు పోలీసు అధికారులు ప్రైవేటు పార్టీలు నిర్వహించారని, మద్యం, గంజాయి అక్కడ వాడారని, ఆ పార్టీలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారన్న సమాచారం మరింత దిగ్భ్రాంతి కలిగిస్తోంది. ఘటనా స్థలం నుంచి కారులో ఉన్న ఆ ఇద్దరు పోలీసు అధికారులను స్థానిక టీడీపీ నాయకులు తప్పించారన్న ఆరోపణలు కూడా అత్యంత తీవ్రమైనవి. నిష్పక్షపాతంగా పనిచేయాల్సిన వ్యవస్థతో అధికార పార్టీ నాయకుల కుమ్మక్కు ఎంత లోతుకు వెళ్లిందో ఈ ఘటన బయటపెడుతోంది.

# రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు!..

## భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు పాయం వెంకయ్య!..




**వి.ఆర్.పురం, ఆగష్టు17 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** రాష్ట్రపార్టీ ఆదేశాల మేరకు ఎన్నికల పొత్తులు, ఉంటాయని, భారతీయ జనతా పార్టీ (బి.జె.పి) రాష్ట్ర నాయకులు పాయం వెంకయ్య, స్పష్టం చేశారు.సోమవారం మండల అధ్యక్షులు ముత్యాల రాంబాబు, అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ మరియు కూటమి ప్రభుత్వం, వర రామచంద్రాపురం, మండలానికి విశేషమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధి చేసిందని, వెల్లడించారు. మండలంలో కేంద్రం ప్రభుత్వం, పోలవరం నిర్వాసితులకు, సుమారు 30, గ్రామాలకు పైగా నష్ట పరిహార ప్యాకేజీ అందించిందని, పెద్ద మటి పల్లి"టూ" వయా తెల్ల వారి గూడెం, మీదుగా, చింతూరు, వరకు వరద ప్రత్యామ్నాయ రోడ్డు పనులు జరుగుతున్నాయని తెలిపారు. వి.ఆర్.పురం మండలంలో మండలంతో పాటు పోలవరం జిల్లాలో ఎవరితో పొత్తు పెట్టుకోవాలో రాష్ట్ర పార్టీ నిర్ణయిస్తుందని పార్టీ ఆదేశాలు మేరకు పొత్తులు ఉంటాయని అందుకు అనుగుణంగా కార్యకర్తలు, సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.సుమారు అన్నీ పంచాయతీలలో ఎన్నికలకుసిద్ధంగా ఉండాలని కోరారు. కొంత మంది ఎన్నికలకోసం రాజకీయాలు చేస్తుంటే,భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కోసం, ప్రజల క్షేమం కోసం, పాటు పడుతుందని పేర్కొన్నారు. రాబోయే కాలంలో భారతీయ జనతా పార్టీ బలపడుతుందని జోస్యం చెప్పారు. ఈ ప్రాంత నిర్వాసితులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో, మండల సెక్రెటరీ ఉయిక రత్తయ్య, గిరిజన మోర్చా నాయకులు సోంది నాగేశ్వరావు, సీనియర్ నాయకులు తుర్రం వెంకటనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# మా గ్రామానికి కరెంటు లైన్ ఇవ్వండి

## బెడదనూరు గ్రామస్తులు ఐటిడిఎ పిఓ కి వినతిపత్రం



**బుట్టాయగూడెం ఆగష్టు 17((ప్రజాజ్యోతి):-** మండలంలోని రెడ్డి గణపవరం పంచాయతి బెడదనూరు గ్రామానికి టౌన్ ఫీడర్ కరెంటు లైను పనులను కొనసాగించాలని,ఆ గ్రామ ప్రజలు సోమవారం కెఆర్ పురం ప్రాజెక్టు అధికారి కె రాములు నాయక్ కి గ్రామస్తులు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భం గా బెడదనూరు గ్రామస్తులు మాట్లాడుతూ గతంలో బెడదనూరు గ్రామానికి జీలుగు మిల్లి మండలం కామయ్యపాలెం పంచాయి తీ బొత్తప్పగూడెం గ్రామం నుండి బెడద నూరు గ్రామానికి కరెంటు లైన్ ఉండేదని అన్నారు.ఆ లైను అటవీ మార్గాన ఉండటం వల్ల ఏదైనా సమస్య వస్తే దానిని సరి చేయటానికి రోజుల తరబడి పట్టేదని అన్నారు.ఇప్పుడు టౌన్ ఫీడర్ కరెంటు లైన్ బుట్టాయిగూడెం నుండి జీలుగుమిల్లి వెళ్లే ప్రధాన రహదారిలో గల జల్లేరు వాగు బ్రిడ్జి దగ్గర నుండి బెడదనూరు గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పక్కన నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ పనులు 75% పూర్తయినవని తెలిపారు. అయితే ఇప్పుడు అటవీశాఖ అధికారులు ఇది రిజర్వ్ ఫారెస్ట్ అని ఈ రోడ్డు పక్కనుంచి కరెంటు లైన్ వేయటం కుదరదని ఆపివేసి నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ శాఖ వారిని కరెంటు లైన్ వేయించడానికి అనుమతి ఇవ్వమని ఎంత బతిమిలాడినా ఒప్పుకోకుండా నిర్దాక్షిణ్యంగా కరెంటు లైన్ ను వేయకుండా నిలిపి వేసినారని వారు తెలిపారు.ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో ఎలక్ట్రికల్ డి ఈ,ఫారెస్ట్ రేంజ్ అధికారులకు మా ఊరికి కరెంటు లైను కావాలని దీనికి అనుమతులు ఇవ్వమని వినతి పత్రాలు సమర్పించుకొని యున్నామన్నారు. అయినా కూడా జరుగుతున్న కరెంటు పనులను అటవీ శాఖ అధికారులు నిలిపివేసినారని వారు ఐటిడిఎ పిఓకి విన్నవించారు. బెడదనూరు గ్రామానికి కరెంటు లైన్, పక్క తారు రోడ్డు, గ్రామంలో సిసి రోడ్లను సత్వరమే నిర్మాణం చేయాలని ఐటిడిఎ పిఓ ను గ్రామస్తులు కోరడం జరిగినది.

# 40 సంవత్సరాలు పైబడి ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేశాం

## పెన్షన్ సౌకర్యం కల్పించండి కడప జిల్లా వెటరన్ జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా కలెక్టర్ కు వినతి



**కడప, ఆగష్టు, 17,**40 సంవత్సరాల పైబడి జర్నలిస్టులుగా పని చేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేశామని తమకు జర్నలిస్టుల కు పెన్షన్ సౌకర్యం కల్పించాలని సోమవారం కడప కలెక్టర్ కార్యాలయం సభా భవనంలో జరిగిన గ్రీవెన్స్ సెల్ కార్యక్రమంలో కడప జిల్లా వెటరన్ సీనియర్ జర్నలిస్టులు అసోసియన్ ఈశ్వరయ్య నాణ్యం పల్లి గోపాలకృష్ణ. గుర్రప్ప, బాలకృష్ణారెడ్డి. ఎస్ ఎం భాష.చీర్ల చెన్నయ్య యాదవ్. శేషారెడ్డి పి ఎస్ రాయుడు. వెంకటేష్ యాదవ్. నాగేశ్వరరావు. మరి కొందరు జిల్లా కలెక్టర్ తోమాట్లాడి వినతి పత్రం అందజేశారు, జిల్లా కలెక్టర్ మరియు పౌర సంబంధాల అధికారి ( డి పి ఆర్ ఓ) గారికి,

**సమస్యలపై సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ**

కడప జిల్లా పరిధిలోని వెటరన్ జర్నలిస్టులమైన మేము గత 40 పైబడి పత్రికా రంగంలో పనిచేస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా సేవలందిస్తున్నాము. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడం, సమాజంలో జరుగుతున్న పరిణామాల ను నిష్పక్షపాతంగా ప్రజల ముందుకు తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైనది. పత్రికా రంగంలో సుమారు 30నుంచి40 పైబడి సంవత్సరాలు ఎక్కువ కాలం సేవలు అందించామని అధికారులకు వివరించారు, 60 సంవత్సరాలు పైబడిన జర్నలిస్టులను వెటరన్ జర్నలిస్టులుగా ప్రభుత్వం గుర్తిస్తున్న విషయం తెలిసిందే. అయితే వయోభారం, ఆదాయ వనరులు తగ్గిపోవడం, కుటుంబ బాధ్యతలు పెరగడం వంటి కారణాలతో వృద్ధాప్యంలో అనేక మంది వెటరన్ జర్నలి స్టులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో జర్నలిస్టులకు ఇప్పటికే పెన్షన్ సౌకర్యం అమలులో ఉన్న నేపథ్యంలో, అదే తరహాలో ఆంధ్రప్రదేశ్‌లోనూ అర్హత కలిగిన వెటరన్ జర్నలిస్టులకు గౌరవప్రదమైన నెలవారీ పెన్షన్ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు, జర్నలిస్టులుగా మా జీవితంలోని అత్యంత విలువైన సంవత్సరాలను ప్రజాసేవకు అంకితం చేసిన మాకు వృద్ధాప్యంలో ప్రభుత్వం అందించే పెన్షన్ కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు మా కుటుంబా లకు ఒక భరోసా, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుంది అన్నారు, కావున కడప జిల్లాలోని వెటరన్ జర్నలిస్టుల విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలించి, మా సమస్యను గౌరవ ముఖ్య మంత్రి గారు, సంబంధిత సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి గారు మరియు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి, ఆంధ్రప్రదేశ్‌లో వెటరన్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుతు న్నామని తెలియజేశారు. మా విజ్ఞప్తిని మానవతా దృక్పథంతో పరిశీలించి, వృద్ధాప్యంలో ఉన్న వెటరన్ జర్నలిస్టులకు ప్రభుత్వం అండగా నిలిచేలా కృషి చేయాలని కోరారు,

## చెన్నూరు లో విద్యార్థులకు కంటి పరీక్షలు



**చెన్నూరు, ఆగష్టు,17,**జాతీయ అందత్వ నివారణ కార్యక్రమంక్రింద చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చెన్నూరు2 పరిధిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల యందు సోమవారం కంటి పరీక్షలు నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ఆప్తాలిమిక్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి పాఠశాల హెచ్ఎంపి రత్నదేవి హెల్త్ సూపర్వైజర్ సుబ్బరామయ్య మల్టీ పర్పస్, వెంకటసుబ్బయ్య నరసయ్య ఏఎన్ఎం రెడ్డమ్మ ఆశ వర్కర్ రాజేశ్వరి జువాలజీ లెక్చరర్ విజయ ప్రసాద్ టీచర్ కశ్రీ టీచర్ పి లక్ష్మయ్య మరియు జిఎన్ఎమ్ ట్రైనింగ్ విద్యార్థినీ లు పాల్గొనడం జరిగింది ఆప్తాలమిక్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ స్కూల్ పిల్లలందరూ తప్పక పరీక్షలు చేయించు కొనవలెను కంటి లోపం ఉన్న పిల్లలకు ప్రభుత్వముఉచిత కంటి అద్దాలు ఇవ్వబడును అలాగని దృష్టిలోపం లేకుండా ఉండాలంటే మంచి పోషక ఆహారం తీసుకోవలెను క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరము కంటి పరీక్షలు చేయించుకోవ లెను తెలిపారు,

## విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంపై పి జి ఆర్ ఎస్ లో తాసిల్దార్ కి ఫిర్యాదు చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

రైతు మరణానికి కారణమైన ఏఈ, లైన్ మాన్ పై హత్య కేసు నమోదు చేయాలి



**గుంతకల్లు ఆగస్టు 17 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మండలంలోని కసాపురం గ్రామం నందు ఈనెల 12 తేదీన బోయ ఆంజనేయు లు తన పొలంలో వ్యవసాయ పనులు చేస్తుండగా విద్యుత్ ప్రమాదం జరిగి, రైతు, ఎద్దు మరణించడం జరిగినది. ఈ ప్రమాదానికి ముఖ్య కారణం విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణం ముఖ్యంగా విద్యుత్ శాఖ రూరల్ మరియు కసాపురం గ్రామం లైన్మెన్ నిర్లక్ష్యం వలన జరిగినది. విద్యుత్తు ఫోల్స్ లైన్లో వైర్లు. విద్యుత్ ప్రమాణాలు సేఫ్టీ ప్రికాషన్స్ ప్రకారం నిర్మాణం చేపట్టక పోవడం వల్లే ప్రమాదం జరిగినది.. ప్రమాదం జరిగి సోమవారం తో నాలుగు రోజులు గడుస్తున్న ప్రమాదం జరిగిన ప్రదేశంలో ఇంకా ప్రమాదకరంగా కేవలం వ్యవసాయ భూమికి నాలుగు ఐదు అడుగుల ఎత్తులోనే విద్యుత్తు లైన్లో కొనసాగుతున్నాయి.. ప్రాణనాష్టం జరిగినా కూడా విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కొనసాగుతూనే ఉంది. లక్షలాది రూపాయ లు జీతాలు తీసుకొని ప్రమాదాలకు కారణమవు తున్న విద్యుత్ శాఖ అధికారుల మీద హత్య కేసు నమోదు చేయాలని బాధిత కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని బాధిత కుటుంబంలో ఒక ఉద్యోగ అవకాశం కల్పించాలని సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) లో తాసిల్దార్ రమాదేవికి ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కసాపురం వెంకటేష్ మాదిగ, మాజీ మండల అధ్యక్షులు టి. లక్ష్మీనారాయణ మాదిగ ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదును స్వీకరించిన తాసిల్దార్ రమాదేవి క్షేత్రస్థాయిలో సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించడం జరిగింది.

## నిందితుడు కుమారుడి అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు



**బేతంచెర్ల, ఆగస్టు 17(ప్రజా జ్యోతి)**తండ్రిని సిమెంట్ ఇటుక, కట్టెతో దాడి చేసి హత్య చేసిన కేసులో కుమారుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు బేతంచెర్ల సీఐ డి. వెంకటేశ్వరరావు తెలిపారు.సీఐ తెలిపిన వివరాల మేరకు.. బేతంచెర్ల మండలం ఆర్.ఎస్. రంగాపురం గ్రామానికి చెందిన ఆకుల శివకుమార్ (49) ఈ నెల 15న రాత్రి సుమారు 10 గంటల సమయంలో హత్యకు గురయ్యాడు. కుటుంబ కలహాల నేపథ్యంలో అతని కుమారుడు ఆకుల శరత్ కుమార్ (23) సిమెంట్ ఇటుక, కట్టెతో తండ్రిపై దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. తీవ్రంగా గాయపడిన శివకుమార్ మృతి చెందినట్లు పేర్కొన్నారు.ఈ ఘటనపై బేతంచెర్ల పోలీస్ స్టేషన్‌లో సిఆర్ .నెం.141-2026గా, బి.ఎన్.ఎస్ సెక్షన్ 103(1) కింద హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ డి. వెంకటేశ్వరరావు తెలిపారు.దర్యాప్తులో భాగంగా నిందితుడు ఆకుల శరత్ కుమార్‌ను సోమవారం ఉదయం 11.గంటల సమయంలో ఆర్.ఎస్. రంగాపురం గ్రామ శివారులో మద్దిలేటి స్వామి గుడికి వెళ్లే మార్గంలోని కాశిరెడ్డి నాయన ఆశ్రమం వద్ద అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. అనంతరం నిందితుడిని కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌కు పంపినట్లు సీఐ తెలిపారు.నేరానికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని సీఐ డి. వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు.

## గిరిజనులకు భరోసా ఇచ్చిన కాపు జేఏసీ కన్వీనర్ వాసిరెడ్డి నందిబాబు





**శంఖవరం: ఆగస్టు 17 (ప్రజా జ్యోతి న్యూస్)** శంఖవరం మండలం వేళంగి పంచాయతీలోని గిరిజన గ్రామం ఆవేల్తిలో హనుమాన్ దళ్ సభ్యులచే నిర్మించిన వినాయక, హనుమాన్ విగ్ర హాల ఆవిష్క రణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాపు జేఏజ కన్వీన ర్ వాసిరెడ్డి నందిబాబు నాయుడు హాజర య్యారు. అనంతరం గిరిజనులు మరియు హను మాన్ దళ్ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆవేల్తి, పెద్దూరు, ఒంద్రాగుల గ్రామాల గిరిజనుల జీవన విధానం గురించి అడిగి తెలుసుకు న్నారు. స్వాతంత్ర్యం వచ్చి 8 దశాబ్దాలు గడిచినా కనీసం రహదారి, తాగునీరు, నివాసం లేని వారి దుస్థితిని చూసి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి సమస్యలను అతి త్వరలో స్థానిక మీడియా, కలెక్టర్ మరియు డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకువెళతానని, గిరిజనులకు కనీస న్యా యం జరిగే వరకు వారితో కలిసి నడుస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హను మాన్ దళ్ సభ్యులు గణేష్, కన్నా, శ్రీ శ్రీ శ్రీ విశ్వనాథ భారతి, వరహాలు, మోహన్, గోపాలకృష్ణ, వేళంగి సర్పంచ్ మల్లేసు, పెద్దమల్లాపురం సర్పంచ్ చెంచులయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఎల్సీకి వెంటనే సాగునీరు విడుదల చేయాలి



**హోళగుంద, ఆగస్టు 17, ప్రజా జ్యోతి న్యూస్** తుంగభద్ర ఎల్ఎల్సీ కాలువ కింద రైతులు పంటలు సాగు చేసుకునేందుకు వెంటనే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మండల నాయకులు సోమవారం హోళగుంద మండల తహసీల్దార్కు మెమొరాండం సమర్పించారు.గత మూడు నెలలుగా కర్ణాటక ఎగువ ప్రాంతాల్లో ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడంతో తుంగభద్ర డ్యామ్లో నీటి కొరత ఏర్పడిందని నాయకులు తెలిపారు. అయితే గత 20 రోజులుగా ఎగువ ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో జలాశయంలోకి భారీగా వరద నీరు చేరిందన్నారు. ప్రస్తుతం తుంగభద్ర డ్యామ్లో సుమారు 70 టీఎంసీల నీటి నిల్వ ఉందని పేర్కొన్నారు. ఇంతటి నీటి లభ్యత ఉన్నప్పటికీ తుంగభద్ర బోర్డు ఎల్ఎల్సీకి నీటి విడుదలపై ఇప్పటివరకు స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవడం వల్ల రైతులు అయోమయానికి గురవుతున్నారని బీజేపీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, తుంగభద్ర బోర్డుతో చర్చించి ఎల్ఎల్సీ కాలువకు వెంటనే సాగునీరు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.సకాలంలో నీరు విడుదలైతే రైతులు పంటలు వేసుకునేందుకు అవకాశం ఉంటుందని, ఆలస్యం జరిగితే సాగు సీజన్ కోల్పోయే ప్రమాదం ఉందని నాయకులు పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చిదానంద, సింగిల్ విండో డైరెక్టర్ ఏఈఎన్ ప్రసాద్, మండల జనరల్ సెక్రటరీ మహేష్ ఉల్లిగన్న, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు జై గౌడ్, బెనకప్ప కూటమి నాయకులు తిక్కస్వామి, రారావి సిద్ధ తదితరులు పాల్గొన్నారు.

## హోళగుందలో 56వ డిస్ట్రిబ్యూటరీ కింద గ్రావెల్ రోడ్డు పనులు ముమ్మరం



**హోళగుంద, ఆగస్టు 17, ప్రజా జ్యోతి న్యూస్** హోళగుంద మండల పరిధిలోని 56వ డిస్ట్రిబ్యూటరీ కింద గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.ఎన్నో సంవత్సరాలుగా రైతులకు ఇబ్బందిగా మారిన రహదారి సమస్యకు పరిష్కారం లభించడంతో స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.నిర్మాణ పనులను ఇరిగేషన్ ఏఈ ఈశ్వర్, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ మిక్కిలినేని ప్రసాద్, మాజీ సర్పంచ్ రాజా పంపన్న గౌడ్, టిడిపి సీనియర్ నాయకుడు అబ్దుల్ సుభాన్ , లస్కర్ శివన్న డిస్ట్రిబ్యూటరీ నెంబర్ రారావి యల్లప్ప, టీడీపీ యువ నాయకుడు రారావి సిద్దు బుడగజంగాల రంగన్న ,కొరివి హనుమేష్ తదితరులు పరిశీలించి పనుల పురోగతిని పర్యవేక్షించారు.రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు గతంలో రహదారి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని, ముఖ్యంగా వర్షాకాలంలో రాకపోకలు మరింత కష్టతరంగా ఉండేవని తెలిపారు. ప్రస్తుతం గ్రావెల్ రోడ్డు నిర్మాణం చేపట్టడంతో రైతులకు రాకపోకలు సులభతరం కానున్నాయి.రైతుల సమస్యను గుర్తించి రహదారి నిర్మాణ పనులు చేపట్టడంపై ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, సంబంధిత అధికారులకు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ ప్రతినిధులకు రైతులు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## చెకుముకి సైన్స్ సంబరాలు 2026 పోస్టర్ ఆవిష్కరణ



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంతో పాటు వారిలో దాగి ఉన్న సృజనాత్మకత, ప్రతిభను వెలికితీసేందుకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న చెకుముకి సైన్స్ సంబరాలు--2026కు సంబంధించిన పోస్టర్ను సోమవారం గొల్లప్రోలు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు వెన్న శ్రీనివాసరావు, బి. శివప్రసాద్, జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు పాల్గొని చెకుముకి పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించడం, మూఢనమ్మకాలకు దూరంగా శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చడం, ప్రశ్నించే తత్వాన్ని అభివృద్ధి చేయడం వంటి లక్ష్యాలతో చెకుముకి సైన్స్ సంబరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చెకుముకి టాలెంట్ టెస్ట్ ద్వారా విద్యార్థుల్లోని విజ్ఞానం, ఆలోచనా శక్తి, సృజనాత్మకతను వెలికితీయడానికి అవకాశం కల్పిస్తున్నామని పేర్కొన్నారు.ఈ టాలెంట్ టెస్ట్కు 6, 7, 8, 9, 10వ తరగతుల విద్యార్థులు అర్హులని తెలిపారు. విద్యార్థులు తెలుగు లేదా ఇంగ్లీష్ భాషల్లో తమకు నచ్చిన భాషలో పరీక్ష రాయవచ్చని వివరించారు. చెకుముకి సైన్స్ సంబరాలు నాలుగు స్థాయిల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటగా పాఠశాల స్థాయి పరీక్షను ఆగస్టు 27న, అనంతరం మండల స్థాయి పరీక్షను సెప్టెంబర్ 11న, జిల్లా స్థాయి పరీక్షను సెప్టెంబర్ 27న నిర్వహించనున్నట్లు చెప్పారు. రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు నవంబర్ 1, 2, 3 తేదీల్లో నిర్వహించనున్నట్లు వెల్లడించారు.విద్యార్థులు పెద్ద సంఖ్యలో చెకుముకి టాలెంట్ టెస్ట్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో సైన్స్పై ఆసక్తిని పెంపొందించడం ద్వారా భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా, పరిశోధకులుగా ఎదిగే అవకాశాలు మెరుగుపడతాయని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు దాడి పద్మనాభం, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చేతులూరి సూరిబాబు, గొల్లప్రోలు చెకుముకి కన్వీనర్ అనిశెట్టి సీతారామరాజు, జన విజ్ఞాన వేదిక గొల్లప్రోలు మండల అధ్యక్షులు ఏలేటి నానిబాబు, యూటీఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వి. సత్యనారాయణతో పాటు పలువురు ఉపాధ్యాయులు, జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు పాల్గొన్నారు.

# గుంతకల్లులో ఏపీయూడబ్ల్యూజే 70వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు








**గుంతకల్లు ఆగస్టు 17 (ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) 70వ ఆవిర్భావ దినోత్సవం గుంతకల్ పట్టణంలోని ఏపీయూడబ్ల్యూజే కార్యాలయంలో సమస్త జండా ఎగరవేసి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా స్థానిక జర్నలిస్టులందరూ కలిసి కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే నియోజకవర్గం అధ్యక్షులు జిఎం మొహమ్మద్ రఫీ మాట్లాడుతూ ఏపీయూడబ్ల్యూజే యూనియన్ 1957 ఆగస్టు 17న ఆవిర్భవించిందని, 2027 ఆగస్టు 17 నాటికి 69 సంవత్సరాలు పూర్తిచేసుకుని 70వ వసంతంలో అడుగుపెడుతుందని ఆనాటి నుండి నిరంతరం ఏపీయూ డబ్ల్యూజే పత్రికా స్వేచ్ఛను కాపాడుతూ, ప్రజా సమస్యలను ఎలుగెత్తి చాటడంలో జర్నలిస్టులు నిర్వర్తిస్తున్న పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. సమాజానికి నిజాలను అందించే ప్రయాణంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను కలిసికట్టుగా యూనియన్ తరపున పరిష్కరించుకోవ డానికి కృషి చేస్తామని అభిప్రాయ పడ్డారు. అనంతరం జర్నలిస్టులంతా కలిసి స్థానిక ఆర్డీవో, తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి ఆర్డీవో శ్రీనివాస్, తాసిల్దార్ రమాదేవి కి జర్నలిస్టులకు తగిన సంక్షేమ పథకాలు వర్తింపజే యాలని, ఇళ్ల స్థలాలు మరియు సమస్యలను పరిష్కరించా లని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే యూనియన్ నాయకులు హరి గోపాలరావు, శేషగిరి, చంద్రశేఖర్, శ్రీనివాసులు, బాబురావు, ఆనందరాజు, గుడిసి చిన్న, కురబహరి, ఖాజావలి, రామచంద్ర, రఘునాథ్ రెడ్డి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# పరమేశ్వరుని సన్నిధిలో భక్తి పరవశం భక్తులకు అన్నదాన సేవ

**కుమారుడి పుట్టినరోజు సందర్భంగా కిలారు సుధాకర్--ప్రసన్న దంపతుల అన్నదానం**

**ప్రతి సోమవారం అన్నదాన సేవ కొనసాగిస్తామని ఆలయ కమిటీ వెల్లడి**

**ఎటపాక, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి):** పవిత్ర సోమవారం సందర్భంగా ఎటపాక మండలం బుట్టాయిగూడెం గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకుని పరమేశ్వరుడిని దర్శించుకున్నారు. స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించడంతో ఆలయ ప్రాంగణమంతా శివనామస్మరణతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

**దాతల ఉదారతతో అన్నదాన సేవ**

ప్రత్యేక పూజల అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నెల్లిపాక గ్రామానికి చెందిన కిలారు సుధాకర్--ప్రసన్న దంపతులు తమ కుమారుడు శరత్చంద్ర పుట్టినరోజును పురస్కరించుకుని భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. వందలాది మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించి దాతల కుటుంబాన్ని ఆశీర్వదించారు.

**ప్రతి సోమవారం అన్నదానం**

భక్తుల సహకారంతో ఇకపై ప్రతి సోమవారం ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ అభివృద్ధి, సేవా కార్యక్రమాల్లో భక్తులు అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు.

**పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు**



శివాలయంలో భక్తులకు అన్నదానం అందిస్తున్న దృశ్యం భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరిస్తున్నారు

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కుసుమరాజు సురేష్, కిలారు రాజశేఖర్, అరవ కామేశ్వరరావు, సరియం బుజ్జి, పులుసు కోటేశ్వరరావుతో పాటు గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సోమవారం కావడంతో ఆలయం భక్తుల రద్దీతో కిటకిటలాడుతూ ఆధ్యాత్మిక శోభతో విలసిల్లింది.

# వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇవ్వాలి

### సీనియర్ సిటిజెన్స్ సంక్షేమ సంఘం వినతి.

**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. ఆగస్టు 17.** నిరాదరణకు గురవుతున్న వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇవ్వాలని పాలకొల్లు సీనియర్ సిటిజెన్స్ సంక్షేమ సంఘం ప్రభుత్వానికి విన్నవించింది.ప్రపంచ వయో వృద్ధుల కోరికల దినోత్సవం సందర్భంగా స్థానిక సీనియర్ సిటిజెన్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు యర్రంశెట్టి వెంకట రత్నం, ప్రధాన కార్యదర్శి జి ఎస్ ఎన్ మూర్తి ల ఆధ్వర్యంలో సోమవారం సీనియర్ సిటిజెన్స్ సంక్షేమ సంఘం సభ్యులు పాలకొల్లు వీదులలో నినాదాలు చేస్తూ ర్యాలీ జరిపారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని తహసీల్దార్ యడ్ల కిషోర్ కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు యర్రంశెట్టి వెంకట రత్నం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వృద్ధుల సంక్షేమానికి వారికి ఆస్తి, ప్రాణరక్షణకు, నిరాధనకు గురికాకుండా ప్రశాంత జీవనం గడుపుటకు తగిన నిధులు కేటాయించవలసినదిగా కోరుతూ.. ఆంధ్ర ప్రదేశ్ లో 60 సంవత్సరములు పై బడిన వారు సుమారు 60 లక్షలు మంది వున్నారని,వారిలో 60% మంది గ్రామీణ ప్రాంతాల్లో తగిన ఆహారము, ఆరోగ్యము, ఆవాసము, ఆదరణ, రక్షణ లేక, హీనాతిహీనంగా దుర్భరమైన జీవితం గడుపుతున్నారని, 40 సంవత్సరాలు వివిధ వృత్తులలో పనిచేసి దేశానికీ సమాజానికి హితోదిక సేవలు అందించి, చివరిదశలో పిల్లలు, సమాజంలో నిర్లక్ష్యానికి, నిరాధరణకు గురవుతున్న వృద్ధులకు కేంద్ర ప్రభుత్వం 2007 లో వృద్ధుల పోషణ, సంరక్షణ చట్టము,రాష్ట్ర ప్రభుత్వము 2011లో, తల్లిదండ్రులు, వృద్ధుల పోషణ, సంక్షేమ నియమావళి జారి చేసిందన్నారు. వాటి అమలుకు తగిననిధులు సిబ్బంది లేనందున చట్టం, అమలు చాలా నిరాశజనకంగా ఉంటున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులకు 4000/- పించన్ ఇచ్చినా, కేంద్ర ప్రభుత్వం 1999 వయో వృద్ధుల జాతీయ విధానము ద్వారా ఆరోగ్యం, సంరక్షణ కొరకు కొంత కృషి చేసినా, ఐక్యరాజ్య సమితి ప్రపంచ వయోవృద్ధులకోరికల దినోత్సవం ఆగస్టు16 జరపాలి అనిఆదేశించినా.. సమాజంలో వృద్ధుల సంక్షేమం పట్ల అవగాహన, అమలు లోపం వల్ల ప్రతీఏటా ప్రభుత్వాలకు వినతిపత్రాలు సమర్పిస్తూనేఉన్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు వంగా నరసింహారావు




కోశాధికారి పేరిచర్ల సత్య ప్రతాప్ రాజు, అడ్డాల వాసుదేవ రావు, డి.రామకృష్ణం రాజు,ముక్కు బాబు కలిదిండి వెంకటపతి వర్మ, పెనుగొండ సూర్యనారాయణ, రాయి సూరిబాబు, పుత్సల నాగ లింగేశ్వరరావు, సలాది సత్యనారాయణ మూర్తి, యర్రమిల్లి నరసింహ రావు (వై ఎన్ ఆర్ ) కానూరి ప్రభాకర్ (కంచి సత్యనారాయణ, కంచర్ల గౌరి, ముచ్చర్ల ప్రసాద్, గెద్దాడ పనీంద్రుడు, శ్రీమతి వి దుర్గాపాలేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# తుంగభద్రలో 94 టీఎంసీలున్నా ఏపీ వాటా ఎందుకు తేలేదు

**తెర్నేకల్ సురేందర్ రెడ్డి**

**కర్నూలు జిల్లాకు రావాల్సిన ఎల్ఎల్సీ ఖరీఫ్ నీటి వాటాను చంద్రబాబు ప్రభుత్వం ఎందుకు అడగడం లేదు**

**హాలహర్వి, హొళగుంద మండలాల్లో ఎండిపోతున్న పత్తి, మిరప పైర్లు పశువుల పోషణ కు, ప్రజల తాగునీటికి కష్టాలు**

**కర్ణాటక అడ్డుకట్టలతో సరిహద్దు రైతుల విలవిల.. కలెక్టర్ ఏ. సిరి వెంటనే చర్యలు తీసుకోవాలి**

**వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి, గ్రేటర్ రాయలసీమ ప్రాజెక్టుల టాస్క్‌ఫోర్స్ జిల్లా కో-ఆర్డినేటర్ డిమాండ్**



**హాలహర్వి ఆగస్టు 17, ప్రజా జ్యోతి:-**తుంగభద్ర జలాశయంలో ప్రస్తుతం దాదాపు 94 టీఎంసీల నీరు పుష్కలంగా ఉన్నప్పటికీ, కర్నూలు జిల్లా రైతాంగానికి దక్కాల్సిన ఎల్ఎల్సీ (దిగువ స్థాయి కాలువ) ఖరీఫ్ వాటా నీటిని సాధించడంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి, గ్రేటర్ రాయలసీమ ఇరిగేషన్ ప్రాజెక్టుల టాస్క్‌ఫోర్స్ కర్నూలు జిల్లా కో-ఆర్డినేటర్ తెర్నేకల్ సురేందర్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. డ్యామ్ నిండుకుండలా ఉన్నా ఆంధ్ర వాటాను కర్ణాటక ప్రభుత్వాన్ని ఎందుకు నిలదీసి అడగడం లేదని ఆయన ప్రశ్నించారు. ఎల్ ఎల్ సి కు నవంబర్ 10 వరకు రావలసిన నీటి వాటా రోజుకు 650 క్యూసెక్కుల ప్రకారం 90 రోజులు నీళ్ళు ఇచ్చి రైతులను ఆదుకోవాలి, ఇప్పటికే 10 రోజులు ఆలస్యమైనది, దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలి పంటలు ఎండిపోతున్నాయి. ఈ సందర్భంగా తెర్నేకల్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ. హాలహర్వి, హొళగుంద మండలాల పరిధిలోని ఎల్ఎల్సీ ఆయకట్టు కింద తొలకరి వర్షాలకు రైతులు ఎంతో ఆశతో వేలాది ఎకరాల్లో పత్తి, మిరప పంటలను సాగు చేశారన్నారు. కాలువ నీరు వస్తుందని నమ్ముకున్న రైతన్నలకు నేడు నిరాశే ఎదురవుతోందన్నారు. ఎల్ఎల్సీ కాలువలో కర్ణాటక వాటా నీరు మాత్రమే ప్రవహిస్తోందని సాకు చూపుతూ సరిహద్దు బాపురం, 121, 155 కి.మీల వద్ద గేట్లు దించి, ఇసుక బస్తాల అడ్డుకట్టలతో ఆంధ్ర భూభాగంలోకి చుక్క నీరు రాకుండా బంధించారని, దీనివల్ల పంటలు కళ్లముందే ఎండుముఖం పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ జోక్యం చేసుకోవాలి ఏపీ వాటాను సాధించాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి తక్షణమే ఈ తీవ్ర సమస్యపై జోక్యం చేసుకుని, తుంగభద్ర బోర్డు ఉన్నతాధికారులతో మాట్లాడి కర్నూలు జిల్లాకు రావాల్సిన పూర్తి స్థాయి ఖరీఫ్ వాటా నీటిని విడుదల చేయించి రైతులకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు ప్రభుత్వం తక్షణమే మేల్కొని కర్ణాటక ప్రభుత్వంతో ఉన్నత స్థాయిలో చర్చలు జరిపి ఎల్ఎల్సీ కాలువ ద్వారా సరిహద్దు గ్రామాలకు పూర్తిస్థాయి సాగు, తాగునీరు అందేలా చేయాలని, లేనిపక్షంలో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు..

# మాదిగలకు ఇంటి స్థలాలు కేటాయించాలి





**కడప, ఆగస్టు 17:** కడప నగరంలోని బాలాజీనగర్ సమీపంలోని బుగ్గవంక పరిసర ప్రాంతంలో చెమ్ముమియాపేట రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 601లో ఉన్న 5.70 సెంట్ల ప్రభుత్వ భూమిని మాదిగలకు కేటాయించి, డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ భవనాన్ని నిర్మించడంతో పాటు ఇళ్ల స్థలాల పట్టాలు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ మాదిగల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కడప కలెక్టర్ కార్యాలయం ఎదుట మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. బుగ్గవంక సమీపంలోని సర్వే నంబర్ 600లో గతంలో సుమారు 50 సెంట్లలో అరుంధతీ సేవా సంఘం భవనం ఉండేదన్నారు. 1992లో సంఘం ఆధ్వర్యంలో చర్మాల సేకరణ, విక్రయాల ద్వారా మాదిగ చర్మకారులు జీవనం సాగించేవారని తెలిపారు. 2001లో వచ్చిన వరదల కారణంగా బుగ్గవంకకు సమీపంలోని ఆ భవనం కొట్టుకుపోయిందన్నారు.

అనంతరం పక్కనే ఉన్న సర్వే నంబర్ 601లోని ప్రభుత్వ భూమిని మాదిగలకు ఇంటి స్థలాల కోసం కేటాయించాలని అప్పటి జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. అయితే కొందరు వ్యక్తులు ఆ భూమిపై హక్కులు ఉన్నట్లు పేర్కొంటూ న్యాయస్థానాలను ఆశ్రయించారని ఆరోపించారు. గతంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నివేదికలో సదరు భూమిని లియాఖత్‌కు కేటాయించడం సాధ్యం కాదని పేర్కొన్నట్లు జేఏసీ నాయకులు తెలిపారు. అదే సర్వే నంబర్‌లో కొంతమంది మాదిగలకు అప్పటి రెవెన్యూ అధికారులు ఇంటి స్థలాల పట్టాలు మంజూరు చేశారని, పలువురు అక్కడ ఇళ్లు నిర్మించుకుని నివాసం ఉంటున్నారని చెప్పారు. సంబంధిత న్యాయపరమైన వివాదాల్లో పలు రిట్ పిటిషన్లు కొట్టివేయబడినప్పటికీ సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. 2001 నుంచి సుమారు 25 సంవత్సరాలుగా మాదిగలకు ఇంటి స్థలాలు, డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ భవన నిర్మాణం కోసం పోరాటాలు చేస్తున్నామని నాయకులు తెలిపారు. ప్రస్తుతం కొందరు కొత్తగా ఏర్పాటు చేసిన చర్మకారుల సహకార సంఘం పేరుతో భూమిని పొందేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. సుదీర్ఘకాలంగా పోరాటం చేస్తున్న మాదిగలకు ప్రభుత్వ భూమిని కేటాయించి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. సర్వే నంబర్ 601లోని ప్రభుత్వ భూమిని మాదిగలకు కేటాయించి, డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ భవనం నిర్మించడంతో పాటు అర్హులైన మాదిగలకు ఇంటి స్థలాల పట్టాలు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు.

# చేయి చేయి కలుపుదాం.. భోజనశాలను నిర్మిద్దాం





**హోళగుంద జడ్పీ ఉన్నత పాఠశాలలో**

**భోజనశాల నిర్మాణానికి శ్రీకారం**

**పూర్వ విద్యార్థులు, గ్రామ ప్రముఖులకు విరాళాల కోసం పిలుపు**

**హోళగుంద, ఆగస్టు 17, ప్రజా జ్యోతి న్యూస్:-** హోళగుంద మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం భోజనశాల నిర్మాణానికి గ్రామ ప్రముఖులు, పూర్వ విద్యార్థులు నాంది పలికారు. దాదాపు 2 వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్న ఈ పాఠశాలలో భోజనశాల సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు ప్రతిరోజూ ఆరుబయటే మధ్యాహ్న భోజనం చేయాల్సి వస్తున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని సోమవారం భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. "మన ఊరు.. మన పాఠశాల.. మన బాధ్యత" అనే నినాదంతో చేపట్టిన ఈ భోజనశాల నిర్మాణానికి సుమారు రూ.25 లక్షల వ్యయం కానుంది. పాఠశాలలో విద్యనభ్యసించిన ప్రతి పూర్వ విద్యార్థి, గ్రామ ప్రజలు తమ వంతు సహకారం అందించి నిర్మాణాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. గత కొన్నేళ్లుగా విద్యార్థులు ఆరుబయట భోజనం చేస్తుండటంతో పందులు, కుక్కలు, కాకులు సంచరించే పరిస్థితి నెలకొని ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని భోజనశాల నిర్మాణం అత్యవసరమని పేర్కొన్నారు. పాఠశాలలో చదివి ఉన్నత ఉద్యోగాలు, రాజకీయ పదవులు, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి విదేశాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి తమ పాఠశాల రుణం తీర్చుకోవాలని కోరారు.

**భోజనశాల నిర్మాణానికి విరాళాల ప్రకటనలు:**

ఎల్ఎల్సీ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాద్ రూ.4 లక్షలు, మాజీ సర్పంచ్ రాజా పంపన గౌడ్ రూ.1.16 లక్షలు, రైస్‌మిల్ మురళీధర్ రూ.1 లక్ష, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కబీర్ రూ.51 వేలు, మాజీ పాఠశాల కమిటీ చైర్మన్ గూడూరు కాడ సిద్ధప్ప రూ.25 వేలు, టిడిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్దుల్ సుభాన్ రూ.15 వేలు విరాళంగా ప్రకటించారు. ఎంపీపీ తనయుడు ఈసా 100 బస్తాల సిమెంట్, భారత్ యూత్ అసోసియేషన్ రూ.11 వేలు అందించేందుకు ముందుకు వచ్చారు. అలాగే కుడ్లూర్ ఈరప్ప, మహమ్మద్ ఆదం, మంగయ్య, జి.కన్నారావు, ఉపాధ్యాయులు శాంతమూర్తి, కలందర్, నాగరాజు శెట్టి తదితరులు ఒక్కొక్కరు రూ.5 వేల చొప్పున విరాళం ప్రకటించారు. అదే విధంగా భోజనశాల ఫ్లోర్ నందు అవసరమయ్యే బండలను తమ వంతు సహాయంగా జనసేన మండల కన్వీనర్ అశోక్, కో కన్వీనర్ వరాల వీరేష్ ప్రకటించారు. ఇప్పటికే ముందుకు వచ్చిన దాతలను ఆదర్శంగా తీసుకుని పాఠశాలలో చదివిన ప్రతి పూర్వ విద్యార్థి, గ్రామ ప్రముఖులు, దాతలు తమవంతు సహకారం అందించాలని నిర్వాహకులు కోరారు. అందరి సహకారంతో భోజనశాల నిర్మాణాన్ని పూర్తి చేసి విద్యార్థులకు సౌకర్యవంతమైన వాతావరణంలో మధ్యాహ్న భోజనం అందించడమే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజా పంపన గౌడ్, ఎల్ఎల్సీ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాద్, టిడిపి మండల కన్వీనర్ తిప్పయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కబీర్, రైస్‌మిల్ మురళీధర్, మాజీ పాఠశాల కమిటీ చైర్మన్ గూడూరు కాడ సిద్ధప్ప, టిడిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్దుల్ సుభాన్, ఎంపీపీ తనయుడు ఈసా శాలి షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకర విద్యుత్ స్తంభాల తొలగింపుకు పాడాపిడి హామీ

-దివ్యాంగుల హర్షం.



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు మండల పరిధి చేబ్రోలు గ్రామంలో ప్రమాదకర స్థితిలో ఉన్న విద్యుత్ స్తంభాల సమస్య త్వరలోనే పరిష్కరిస్తానని పాడా పిడి హామీ ఇవ్వడంతో దివ్యాంగులు హర్షం వ్యక్తం చేశారు. చేబ్రోలు గ్రామానికి చెందిన వికలాంగ నాయకుడు శ్రీ బీబీవీ సత్యనారాయణ ఇంటి సమీపంలో రెండు 11 కేవీ కరెంట్ స్తంభాలు వంగిపోయి ఎప్పుడు కింద పడతాయో తెలియని స్థితిలో ఉన్నాయి. భారీ గాలులు వీచినప్పుడు స్తంభాలు కూలి ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అంతేకాకుండా సత్యనారాయణ ఇంటి పైనుంచే ఈ 11 కేవీ హైటెన్షన్ లైన్లు వెళ్తుండటంతో ప్రమాదం మరింత ఎక్కువగా పొంచి ఉంది. ఈ తీవ్రమైన సమస్యను పరిష్కరించాలని కోరుతూ గొల్లప్రోలు పట్టణంలో గల దివ్యాంగ నాయకుడు ఉలవశెట్టి శ్రీనివాస్ (శ్రీను) దివ్యాంగులు పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (పాడా) ప్రాజెక్ట్ డైరెక్టర్ కి వినతి పత్రాన్ని సమర్పించారు. పాడాకు కేటాయించిన ప్రత్యేక నిధుల ద్వారా ప్రమాదకరంగా ఉన్న ఆ రెండు స్తంభాలను 4 నుంచి 5 అడుగుల దూరానికి జరిపి వేయాలని, ఇంటిపై నుంచి వెళ్తున్న లైన్లను మార్పించాలని వారు కోరారు.

**స్వయంగా వచ్చి హామీ ఇచ్చిన పీడీ:**

దివ్యాంగుల వినతిపై పాడా పీడీ తక్షణమే సానుకూలంగా స్పందించారు. బయట ఉన్న వికలాంగుల వద్దకు స్వయంగా వచ్చి సమస్యను అడిగి తెలుసుకున్నారు. వినతి పత్రాన్ని పూర్తిగా పరిశీలించిన పిడి స్తంభాలను 5 నుంచి 6 అడుగుల దూరానికి మార్చి సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. పీడీ ఇచ్చిన భరోసాతో యువ స్పందన స్వచ్ఛంద వికలాంగుల సంక్షేమ సంఘం నాయకుడు శ్రీ బీబీవీ సత్యనారాయణతో పాటు, ఆయనకు మద్దతుగా నిలిచిన వివిధ దివ్యాంగ సంఘాల నాయకులు, స్థానిక దివ్యాంగులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

## ఎరువులను నిర్ణీత ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలి

– మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ బాబు



**పొందూరు,ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండలంలోని ఎరువుల దుకాణాలను వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీ చేశారు . ఈ మేరకు యూరియా, డీఏపీతో పాటు ఇతర ఎరువుల నిల్వలు, స్టాక్ వివరాలను పరిశీలించారు. ఎరువులను నిర్ణీత ఎం.ఆర్.పి కంటే అధిక ధరలకు విక్రయించకుండా, రైతులకు ఏం.ఆర్.పి ధరకే అందుబాటులో ఉంచాలని దుకాణదారులకు సూచించారు. అలాగే యూరియా, డీఏపీ తదితర ఎరువులను ఇతర ఎరువులు లేదా ఉత్పత్తులతో ఎలాంటి లింకేజీ లేకుండా, రైతుల అవసరానికి అనుగుణంగా విక్రయించాలని దుకాణదారులకు స్పష్టంగా సూచించినట్లు మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ బాబు తెలిపారు. లింకేజీ పేరుతో ఇతర ఎరువులను తప్పనిసరిగా కొనుగోలు చేయాలని రైతులపై ఒత్తిడి చేస్తే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. అన్ని ఎరువుల దుకాణాల వద్ద అందుబాటులో ఉన్న స్టాక్ వివరాలను బోర్డులపై ప్రదర్శించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులు ఎటువంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, ఎక్కడైనా అధిక ధరలకు విక్రయించడం లేదా బలవంతంగా లింకేజీ చేయడం వంటి ఘటనలు గుర్తిస్తే దుకాణాల వద్ద ప్రదర్శించిన వ్యవసాయ శాఖ అధికారుల ఫోన్ నంబర్లకు సమాచారం అందించాలని కోరారు. రైతుల ఫిర్యాదులపై వెంటనే స్పందించి, ఎరువుల లభ్యత మరియు సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని ఏఓ శ్రీనివాస్ బాబు తెలిపారు. ఈ తనిఖీల్లో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్ కుమార్ , సిబ్బంది పాల్గొన్నారు పాల్గొన్నారు.

## డోన్ డీఎస్పీ శ్రీనివాస్‌కు ఘన సన్మానం, జర్నలిస్టులు డోన్ ఏపీజేపీఎస్





**డోన్ ( ప్రజా జ్యోతి) ఆగస్టు 17,** నంద్యాల జిల్లాడోన్80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అవార్డు అందుకున్న డోన్ డీఎస్పీ శ్రీనివాస్ ను సోమవారం డోన్ డిఎస్పి ఆఫీసు నందు ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. డీఎస్పీ శ్రీనివాస్‌కు పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టు పరిరక్షణ సమితి నాయకులు మాట్లాడుతూ పోలీసు శాఖలో విశిష్ట సేవలు అందిస్తూ ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం డోన్ ప్రాంతానికే గర్వకారణమని అన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో డీఎస్పీ శ్రీనివాస్ చేస్తున్న సేవలను ప్రశంసించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు పరిరక్షణ సమితి రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ నాయకులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొని డీఎస్పీ శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# సూర్యుడు చెరువు కబ్జాపై 'పాడా'కు ఫిర్యాదు

## చెరువు స్థలాన్ని సర్వే చేసి ఆక్రమణలు తొలగించాలని డిమాండ్

## నిబంధనలకు విరుద్ధంగా చెరువు గట్టుపై విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారని ఫిర్యాదు






**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు మొగలి సూర్యుడు చెరువు ఆక్రమణలకు గురవుతోందంటూ స్థానికులు పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులను ఆశ్రయించారు. చెరువు గర్భానికి చెందిన ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని, చెరువు విస్తీర్ణం క్రమంగా తగ్గిపోతున్న పరిస్థితిపై తక్షణమే అధికారులు స్పందించాలని కోరుతూ సోమవారం పాడా ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ ఎన్. శివరాం ప్రసాద్కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు అందజేశారు.గొల్లప్రోలుకు చెందిన ఉలవశెట్టి శ్రీనివాస్ (శ్రీను)తో పాటు పలువురు స్థానికులు పాడా పీడీని కలిసి తమ ఫిర్యాదును అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యుడు చెరువు గర్భాన్ని ఆనుకుని ఉన్న సినిమా థియేటర్ యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. చెరువు గర్భానికి చెందిన విలువైన ప్రభుత్వ భూమిలో కొంత భాగం థియేటర్ పరిధిలోకి వెళ్లిపోయిందని, చెరువు స్థలాన్ని ఆక్రమించినట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు.

### థియేటర్ పరిధిలోకి చెరువు స్థలం?

సూర్యుడు చెరువు గర్భాన్ని ఆనుకుని ఉన్న సినిమా థియేటర్ నిర్మాణం, దాని పరిసర ప్రాంతాలను అధికారులు సమగ్రంగా పరిశీలించాలని ఫిర్యాదుదారులు కోరారు. చెరువు భూమి హద్దులు, ప్రస్తుతం ఉన్న నిర్మాణాలు, రికార్డుల్లో నమోదైన విస్తీర్ణం తదితర అంశాలపై అధికారికంగా సర్వే నిర్వహిస్తే వాస్తవ పరిస్థితి వెలుగులోకి వస్తుందని పేర్కొన్నారు.థియేటర్ యాజమాన్యంతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన కొంతమంది వ్యక్తులు కూడా చెరువు స్థలాన్ని ఆక్రమించి నివాస గృహాలు నిర్మించుకున్నారని వారు పాడా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వానికి చెందిన విలువైన చెరువు భూమి భవిష్యత్తులో మరింత ఆక్రమణలకు గురికాకుండా వెంటనే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కోరారు.

### పాడా పీడీకి ఫిర్యాదు.. సర్వేకు ఆదేశాలు

సూర్యుడు చెరువు ఆక్రమణకు గురైనట్లు వచ్చిన ఫిర్యాదుపై పాడా ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ ఎన్. శివరాం ప్రసాద్ స్పందించినట్లు తెలిసింది. చెరువు విస్తీర్ణం, హద్దులు, ఆక్రమణలపై సంబంధిత అధికారులతో సర్వే నిర్వహించి వాస్తవ పరిస్థితిని గుర్తించాలని అధికారులను ఆదేశించినట్లు సమాచారం. అధికారిక సర్వే పూర్తయిన తర్వాత చెరువు భూమి ఆక్రమణకు గురైనట్లు తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

### నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు?

ఇదిలా ఉండగా, సినిమా థియేటర్‌కు విద్యుత్ సరఫరా చేసే భారీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను నిబంధనలకు విరుద్ధంగా చెరువు గట్టుపైనే ఏర్పాటు చేశారని ఫిర్యాదుదారులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. చెరువు గట్టు పక్కనే ట్రాన్స్‌ఫార్మర్ ఉండటం వల్ల ఆ మార్గంలో ప్రయాణించే బాటసారులు, ద్విచక్ర వాహనదారులు, ఇతర వాహనదారులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసిన ప్రదేశాన్ని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు కూడా పరిశీలించాలని, ప్రజలకు ప్రమాదం కలగకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసినట్లు నిర్ధారణ అయితే దానిని సురక్షిత ప్రాంతానికి తరలించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### తక్షణమే అధికారిక సర్వే నిర్వహించాలి

సూర్యుడు చెరువు మొత్తం విస్తీర్ణాన్ని సంబంధిత రెవెన్యూ, మున్సిపల్, పాడా తదితర శాఖల అధికారులతో కలిసి అధికారికంగా సర్వే చేయించాలని ఉలవశెట్టి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. పాత రికార్డులు, రెవెన్యూ మ్యాపులు, ప్రస్తుత భౌతిక పరిస్థితులను పరిశీలించి చెరువు అసలు హద్దులను నిర్ధారించాలని కోరారు.సర్వేలో ఆక్రమణలు గుర్తిస్తే వాటిని ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా తొలగించి, ప్రభుత్వ చెరువు భూమిని పరిరక్షించాలని అన్నారు. భవిష్యత్తులో చెరువు భూమి మరింత ఆక్రమణకు గురికాకుండా శాశ్వత రక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.పట్టణ ప్రాంతాల్లో చెరువులు, కాలువలు, ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురైతే భవిష్యత్తులో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని స్థానికులు పేర్కొన్నారు. సూర్యుడు చెరువు విషయంలో అధికారులు తక్షణమే స్పందించి సమగ్ర సర్వే నిర్వహించాలని, చెరువు హద్దులను గుర్తించి రక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.చెరువు స్థలం ఆక్రమణకు గురైనట్లు సర్వేలో నిర్ధారణ అయితే సంబంధిత ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని, ఆక్రమించిన ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు. సూర్యుడు చెరువు పరిరక్షణ విషయంలో పాడా అధికారులు తీసుకునే తదుపరి చర్యలపై స్థానికుల్లో ఆసక్తి నెలకొంది.

# వైసీపీకి భారీ షాక్.. టీడీపీలోకి 30 కుటుంబాల చేరిక







### ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు..
### వైకుంఠం జ్యోతి నాయకత్వంపై నమ్మకం
### పార్టీలో చేరిన గ్రామస్తులు

**హోళగుంద, ఆగస్టు 17, ప్రజా జ్యోతి న్యూస్ –** ఆలూరు నియోజకవర్గం హోళగుంద మండలం పెద్ద గోనేహాల్ గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న తెలుగుదేశం పార్టీ విధానాలకు ఆకర్షితులైన 30 వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరాయి.ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి నాయకత్వంపై నమ్మకంతో వైసీపీని వీడి టీడీపీలో చేరిన కుటుంబాలకు ఆమె స్వయంగా పసుపు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొత్తగా పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ.. గ్రామంలో టీడీపీని మరింత బలోపేతం చేసేందుకు ఐక్యంగా పనిచేస్తామని తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.పెద్ద గోనేహాల్ గ్రామంలో ఒకేసారి 30 వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరడం స్థానికంగా రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. రానున్న రోజుల్లో మరిన్ని కుటుంబాలు టీడీపీలో చేరే అవకాశం ఉందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు అండ..!

-బాధిత కుటుంబాలకు ప్రభుత్వం చేయూత
-సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన
-ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు
-టిడిపి రాష్ట్ర నాయకులు మువ్వా శ్రీనివాస్
-మండల సొసైటీ అధ్యక్షులు మాచినేని రాజేష్



సీఎం సహాయనిధి చెక్కులు అందజేస్తున్న ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర నాయకులు మువ్వా శ్రీనివాస్, మండల సొసైటీ అధ్యక్షులు మాచినేని రాజేష్ తదితరులు

**ఎటపాక, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి):** ఆపదలో ఉన్న పేద ప్రజలను ఆదుకోవడంలో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్) కొండంత అండగా నిలుస్తోందని ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు పేర్కొన్నారు. ఎటపాక మండల పరిధిలోని త్రిపురపెంటవీడు గ్రామానికి చెందిన గడేసుల మంగ, నెల్లిపాక గ్రామానికి చెందిన మాగంటి ధరణి, చోడవరం గ్రామానికి చెందిన మాదినేని భానుశ్రీలు తీవ్ర అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందారు. వైద్య ఖర్చులతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆయా కుటుంబాలు తమను ఆదుకోవాలని కోరుతూ వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర నాయకులు మువ్వా శ్రీనివాస్, మండల సొసైటీ అధ్యక్షులు మాచినేని రాజేష్‌లను ఆశ్రయించారు. స్పందించిన నాయకులు ఈ విషయాన్ని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి భాస్కర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో ప్రభుత్వం నుంచి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరయ్యాయి. ఇందులో భాగంగా గడేసుల మంగకు రూ. 1,65,291/-, మాగంటి ధరణికి రూ. 2,26,551/-, మాదినేని భానుశ్రీకి రూ. 1,44,434/- విలువైన చెక్కులను నాయకులు సోమవారం లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కష్టకాలంలో ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం, ఎమ్మెల్యే శిరీషా దేవిలతో పాటు స్థానిక నాయకులకు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాచినేని శ్రీనివాసరావు, కరి శంకర్రావు, పోడియం రామారావు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ పృథ్వీ, డిజిటల్ అసిస్టెంట్ లక్ష్మణ్, మహిళా పోలీస్ మడకం జయ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మహేష్, మాదినేని రాధాకృష్ణ, మాగంటి సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల ఆక్రమణల పై తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన.. ఏపీ ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షుడు డాబా రమేష్..



**కంబదూరు ఆగస్టు 17:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,**కంబదూరు మండల కేంద్రంలోని చాకలి రేవు వద్ద ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి, ఆక్రమణకు గురి అయిన కాలువలను సంరక్షించాలని ఏపీ ఎమ్మార్పీఎస్ కళ్యాణ దుర్గం నియోజక వర్గ నాయకులు ములకనూరు డాబా రమేష్ ఆధ్వర్యంలో కంబదూరు తహసీల్దార్ బాలకిషన్ కు సోమవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఆ కాలువలను కబ్జా చేసి ఆక్రమణ చేయడం తో అటు వైపు వెళ్తున్న రైతులకు తీవ్ర ఆటంకం కలిగిందని ఆయన ఆరోపణ చేశారు. ఈ విషయమై గతంలో పలుమార్లు అర్జీలు ఇచ్చుకున్నప్పటికీ తూతూ మంత్రంగా విచారణ చేసి ,రైతులకు ,గ్రామస్తులకు అన్యాయం చేశారని ఆయన తహశీల్దార్ బాలకిషన్ తో వాగ్వివాదానికి దిగారు. రైతులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని, అవసరమైతే ఎక్కడికైనా , తీసుకెళ్తామని ఆయన హెచ్చరికలు జారీ చేశారు. అదేవిధంగా కంబదూరు మండల పరిధిలోని కురాకుల పల్లి గ్రామ ఎస్సీ కాలని యందు గత రెండు సంవత్సరాలుగా నీటి సమస్య ఉందని, ఆ సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.లేనిపక్షంలో బాధితుల తరుపున ఎంపిడిఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గౌరవ అధ్యక్షులు నాగ రాజు,మండల అద్యక్షులు కిరణ్, ఉపాధ్యక్షులు గణేష్, తదితరులు వినతి పత్రాన్ని సమర్పించిన వారిలో ఉన్నారు.

# మేకల హనుమంతరావును సన్మానించిన ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి

**సీతా ఈశ్వరి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలను అభినందించిన హనుమంతరావు**



**కాకినాడ జిల్లా ఆగస్టు 17 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలోని ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి ఫామ్‌హౌస్‌లో చిరకాల మిత్రుడు,బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, అమరావతి ఎంపీపీ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంపీపీల సంఘం అధ్యక్షుడు మేకల హనుమంత రావును మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి మేకల హనుమంతరావును ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హాలోకం సుధాకర్‌బాబు,పల్నాడు జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి జొన్నబట్ల ఆదిత్య, అమరావతి మండల బీజేపీ అధ్యక్షుడు వానపర్తి పుల్లారావు,క్రోసూరు మండల బీజేపీ అధ్యక్షుడు దమ్మలపాటి శ్రీనివాసరావు,పెద్దాపురపాడు మండల బీజేపీ అధ్యక్షుడు సరిపూడి రామారావు,అచ్చంపేట మండల బీజేపీ అధ్యక్షుడు సత్యనారాయణ,అమరేశ్వర స్వామి ఆలయ పాలకవర్గ సభ్యుడు మేకల శివశంకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకుల మధ్య ఆత్మీయ పలకరింపులు చోటుచేసుకున్నాయి.స్థానిక సంస్థల అభివృద్ధి,ప్రజా సమస్యలు తదితర అంశాలపై పరస్పరం చర్చించుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి చేస్తున్న మండల అభివృద్ధి,సీతా ఈశ్వరి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంపీపీల సంఘం అధ్యక్షుడు మేకల హనుమంతరావు అభినందించారు.

# పెద్దల సభలో పరుష భాషకు తావివ్వొద్దు

**– సభలో చర్చలు హుందాగా , ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగా ఉండాలి**
**– ఎమ్మెల్సీ బొత్స సత్యన్నారాయణ సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న సీనియర్ నాయకుడు**
**– డీఎస్సీ వ్యవహారం పై బొత్స అడుగుతున్న ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పాలి**
**– పరుష పదజాలంతో ఎదురుదాడి చేయడం సరైన పద్ధతి కాదు**
**– గత ప్రభుత్వ హయంలో , ప్రస్తుత ప్రభుత్వ హయంలో జరిగిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాలపై బహిరంగ చర్చకు సిద్ధం కావాలి**
**– సవాల్ విసిరిన వైఎస్సార్సీపీ జిల్లా మహిళా కార్యదర్శి కోట తేజావతి**



**శ్రీకాకుళం , ప్రజాజ్యోతి న్యూస్:**శాసనమండలి వంటి పెద్దల సభలో చర్చలు హుందాగా, ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగా జరగాలని వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా కార్యదర్శి కోట తేజోవతి అన్నారు.సీనియర్ నాయకుడు బొత్స సత్యనారాయణ ని "దద్దమ్మ" అంటూ అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యలు సభా వాఖ్యలను ఖండిస్తూ ఆమె పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బొత్స సత్యనారాయణ సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న సీనియర్ నాయకుడు అని, అటువంటి నాయకుడిని సభా మర్యాదలకు విరుద్ధంగా విమర్శించడం సరికాదన్నారు. డీఎస్సీ అంశంలో అవకతవకలపై సీబీఐ విచారణకు ఆయన డిమాండ్ చేస్తే, దానికి సమాధానం చెప్పకుండా వ్యక్తిగత విమర్శలు, పరుష పదజాలంతో ఎదురుదాడి చేయడం సరైన పద్ధతి కాదని తెలిపారు.డీఎస్సీ వ్యవహారం పై బొత్స అడుగుతున్న ప్రశ్నలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విచారణకు ఎందుకు వెనుకాడుతున్నారు అని ప్రజల్లో వస్తున్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది" అని కోట తేజోవతి స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడు సుదీర్ఘ కాలం ముఖ్యమంత్రిగా పనిచేశారని, వైఎస్ జగన్ ఐదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేశారని పేర్కొన్న ఆమె, ఇద్దరి పాలనలో విద్య, వైద్యం, పాఠశాలలు, ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల అమలుపై బహిరంగ చర్చకు వైఎస్సార్‌సీపీ సిద్ధంగా ఉందన్నారన్నారు.ఎవరి హయాంలో పేద, మధ్యతరగతి ప్రజలకు విద్యా-వైద్య సేవలు మరింత చేరువయ్యాయి , ఎవరి హయాంలో సంక్షేమ పథకాలు ప్రజలకు అందాయి , ఎవరి పాలనలో ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల్లో అభివృద్ధి జరిగింది ఈ అంశాలపై వాస్తవాలతో చర్చకు రండి" అని ఆమె సవాల్ చేశారు.

## ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రజాజ్యోతి రిపోర్టర్ బి.ఎస్.వి ప్రసాద్



**కాకినాడ జిల్లా** శంఖవరం మండలం అన్నవరం గ్రామానికి చెందినటువంటి కొండపాడు సాగు రైతులు, ఈరోజు కాకినాడలో జరుగుతున్నటువంటి గ్రీవెన్స్ నందు వారి అర్జీలను కలెక్టర్ వారికి ఇచ్చియున్నారు. వారికి న్యాయం చేయాలని సావధానంగా ఆలకించినటు వంటి కలెక్టర్ గారు న్యాయం చేస్తానని హామీ ఇచ్చియున్నారు. గత 780 సంవత్సరాలు బట్టి సాగు చేసుకుంటున్నట్టు ఉంటే కొండపోడును గిరిప్రదక్షిణ రోడ్డు, అభివృద్ధి పేరుతో గిరిప్రదక్షిణ రోడ్డుకు అడ్డశికిగా ఉన్నాయని, కొండపూర్ లో ఉన్నటువంటి జీడిమాటి చెట్లు మరియు మామిడి చెట్లను జెసిబి లతో నిర్ధాక్షణంగా ధ్వంసం చేసి ఉన్నారు. వారికి న్యాయం చేయాలని ఈరోజు కలెక్టర్ గారికి అర్జీ సమర్పించడం అయింది. పాల్గొన్న రైతులు చేబ్రోలు వాసు, బోడపాటి సోమరాజు, కొవ్వాడ వీర్రాజు, తాడి చిన్న వెంకటేశులు, ఇందుపల్లి రవికుమార్, సిరికోటి నానిబాబు, బోడపాటి లక్ష్మి, రాయి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

-తహసీల్దార్‌కు వినతిపత్రం-




**బుట్టాయగూడెం ఆగష్టు 17((ప్రజాజ్యోతి):-** మండలంలో పనిచేస్తున్న జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సోమవారం బుట్టాయగూడెం మండల జర్నలిస్టులు స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో జర్నలిస్టులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలని కోరారు. మండలం లోని అర్హులైన జర్నలిస్టులందరికీ వెంటనే ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలన్నారు. నిలిచిపోయిన ప్రమాద బీమా పథకాన్ని తక్షణమే పునరుద్ధరించాలన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం పాత్రికేయ పెన్షన్ పథకాన్ని ప్రారంభించాలన్నారు.విలేకరుల రక్షణ కోసం ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకురావాలన్నారు. విధి నిర్వహణలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎపిడబ్ల్యుజె జిల్లా నాయకులు జక్కుల దాసు,పాముల మురళి,మర్రి రమేష్ బాబు,తలారి దాసు తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ బస్టాండ్ వద్ద గంజాయి పట్టివేత

సమాచారంతో పట్టుకున్న చింతూరు ఎస్సై సంతోష్ కుమార్



**చింతూరు ఆగస్ట్ 17 ప్రజాజ్యోతి** ఆర్టీసీ బస్టాండ్ వద్ద అక్రమంగా గంజాయిని రవాణా చేస్తున్నారని పక్కా సమాచారంతో చింతూరు ఎస్ఐ సంతోష్ కుమార్ స్థానిక బస్టాండ్ లో సోమవారం సాయంత్రం తనిఖీలు నిర్వహించారు.ఈ తనికీలలో కర్ణాటక కి చెందిన శేఖర్, హరీష్ ల నుండి 10 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి తో పాటు రెండు సెల్ ఫోన్లు, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు సీజ్ చేశామని ఎస్ఐ తెలిపారు. నిందితులిద్దరిని అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో చింతూరు ఎస్సై ఎం సంతోష్ కుమార్, ఏపీ ఆర్ స్కూల్ ప్రిన్సిపాల్ కే సుబ్రహ్మణ్యం, విఆర్ఓ, వీఆర్ఏ, చింతూరు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. గంజాయి విలువ సుమారు 5 లక్షల ఉంటుందని తెలి పారు.

## కుటుంబ సంక్షేమానికి ప్రోత్సాహం



**బాపట్ల ఆగస్టు 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** కుటుంబ నియంత్రణ సేవలను ప్రోత్సహిస్తూ అర్హులైన లబ్ధిదారులు, వైద్యులకు జిల్లా యంత్రాంగం నగదు పురస్కారాలు అందజేసింది. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ హాల్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. లబ్ధిదారులకు నగదు చెక్కులు అందజేశారు. కుటుంబ సంక్షేమం, జనాభా నియంత్రణపై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు కుటుంబ నియంత్రణ సేవలను స్వీకరించిన వారిని ప్రోత్సహించే చర్యల్లో భాగంగా ఈ పురస్కారాలను అందించినట్లు అధికారులు తెలిపారు.వాసెక్టమీ చేయించుకున్న పురుషులు, ప్రసవం అనంతరం 48 గంటల్లోపు పి.పి.ఐ.యు.సి.డి. సేవలు పొందిన బాలింతలకు ప్రోత్సాహక నగదు అందించారు. అదే విధంగా కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా అత్యధికంగా వాసెక్టమీ, పి.పి.ఐ.యు.సి.డి. సేవలు అందించిన వైద్యులకు కూడా నగదు పురస్కారాలతో గుర్తింపు కల్పించారు. కుటుంబ నియంత్రణ సేవలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఆరోగ్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులు సూచించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఎస్. విజయమ్మ, డీసీహెచ్ఎస్ డాక్టర్ పద్మావతి, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాకలపూడి అంబేద్కర్ సెంటర్ వద్ద చేపల మార్కెట్‌ను తక్షణమే తొలగించాలి





### ఇంద్రప్రస్థ అపార్ట్మెంట్ అసోసియేషన్ డిమాండ్

**కాకినాడ జిల్లా (ప్రజా జ్యోతి)** కాకినాడ రూరల్ మండలం వాకలపూడి అంబేద్కర్ సెంటర్ శ్రీ గంగాలమ్మ అమ్మవారి ఆలయం మలుపు వద్ద నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన చేపల మార్కెట్‌ను తక్షణమే అక్కడి నుంచి తొలగించాలని వాకలపూడి ఇంద్రప్రస్థ అపార్ట్మెంట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. స్థానిక ట్రాఫిక్, అపరిశుభ్రత సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ సోమవారం అపార్ట్మెంట్ ఆవరణలో వారు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వై. సుధీర్, ఎం. శ్రీనివాసరావు, మరియు నివాసి మనోజ్ లు మాట్లాడుతూ.. గత ఆరేళ్లుగా ఈ ప్రమాదకరమైన మలుపు వద్దే చేపల విక్రయాలు సాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**తీవ్ర ట్రాఫిక్ సమస్యలు – ప్రమాదాల భయం**

అంబేద్కర్ సెంటర్ టర్నింగ్ ప్రాంతం ఎప్పుడూ రద్దీగా ఉంటుందని, ఆ మలుపు వద్దే చేపల మార్కెట్ ఉండటం వల్ల వాహనాలు నిలిచిపోయి తీవ్ర ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. దీనివల్ల వాహనదారులు, పాదచారులు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారని, ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఎక్కువగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.చేపల మార్కెట్ వల్ల పరిసర ప్రాంతాల్లో వ్యర్థాలు పేరుకుపోయి, తీవ్రమైన దుర్గంధం వెదజల్లుతోందని నివాసితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అపరిశుభ్రత కారణంగా స్థానికులు ఆరోగ్య సమస్యల బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి ఎమ్మెల్యే పంతం నానాజీ ప్రత్యేకంగా మార్కెట్ యార్డును ఏర్పాటు చేసినప్పటికీ, వ్యాపారులు అక్కడికి వెళ్లకుండా రోడ్డుపైనే విక్రయాలు సాగించడం బాధాకరమన్నారు. ఇప్పటికే పంచాయతీ కార్యదర్శి పలుమార్లు హెచ్చరించినా వ్యాపారుల్లో ఎలాంటి మార్పు రాలేదని అసోసియేషన్ సభ్యులు ఆరోపించారు.ప్రజల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, మరియు పరిసరాల పరిశుభ్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే స్పందించాలని వారు కోరారు. అంబేద్కర్ సెంటర్ టర్నింగ్ వద్ద చేపల విక్రయాలను పూర్తిగా నిషేధించి, వ్యాపారులందరినీ ప్రభుత్వం కేటాయించిన మార్కెట్ యార్డుకు తరలించేలా శాశ్వత చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పంతం నానాజీని, అధికారులను ఇంద్రప్రస్థ అపార్ట్మెంట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# అభివృద్దేలక్ష్యంగా!..అభిమానులను కలవడమే ధ్యేయంగా!..





### ప్రజలతో మమేకంగా!.. జనసేన పార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ!..



**వి.ఆర్.పురం, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** కూటమి ప్రభుత్వ మార్కు అభివృద్దే లక్ష్యంగా ముందుకు వెళ్తామని జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, వివరించారు. సోమవారం,పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో, అన్నవరం గ్రామంలో,కూటమి కేంద్ర రాష్ట్ర అగ్రనేతలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, రంపచోడవరం నియోజకవర్గ శాసన సభ్యురాలు ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి, తోపాటు కూటమి మండల అధ్యక్షుల ఫొటోలతో కూడిన కరపత్రాలుతో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి పారుదల, అటవీశాఖ, తదితర శాఖలలో పవన్ కళ్యాణ్ మార్క్ ప్రజల్లోకి తీసుకు వెళ్లడం జరిగిందని పేర్కొన్నారు. డోర్ "టూ"డోర్, కార్యక్రమానికి అనూహ్య స్పందన వస్తుందని, గ్రామాల్లోఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,కి అభిమానులు ఊహించని దానికన్నా అధికంగా ఉన్నారని, కలిసికట్టుగా గట్టి ప్రయత్నంచేస్తే అద్భుతాలు జరుగుతాయని, వివరించారు. అనంతరం అన్నవరం,వాగువద్ద నిర్మించిన"లో లెవెల్ బ్రిడ్జి" సందర్శించడం జరిగిందని. వివరించారు. గత వర్షానికి రాకపోకలు నిలిచిపోయాయని, పెద్ద, పెద్ద, వృక్షాలు బ్రిడ్జి వద్దకు కొట్టుకు వచ్చాయని,భారీ వర్షాలుకురిస్తే ప్రారంభం కాకుండానే, కొట్టుకుపోయినా సందేహం లేదని, ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కోట్లాది రూపాయలు, వెచ్చించి ఈతాత్కాలిక వంతెనతోనే సరి పెట్టకుండా ప్రభుత్వం హై లెవెల్ బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టాలని, ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని, ఆయన అన్నారు. అనంతరం రేఖపల్లిలో గల కస్తూర్బాగాంధీ బాలికా ఆశ్రమ పాఠశాల ను సందర్శించడం జరిగింది.ఈ క్రమంలోవిద్యార్థులకు క్రమ శిక్షణ, మంచి విద్యాభ్యాసం అందించాలని ఆయన కోరారు. డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా కూటమి ప్రభుత్వం నారా లోకేష్, ప్రతి ష్టాత్మకంగా తీసుకుదని, పరిశీలనలో భాగంగా నాణ్యమైన భోజనం మెనూ ప్రకారంగా ఉన్నందున ఆయన హార్షం వ్యక్తం చేశారు.ఇలానే విద్యార్థులకు అన్ని పోషకాలతో కూడిన భోజనాన్ని అందిస్తున్నామని, మెనూ ప్రకారంనాణ్యంగా అమలు చేయాలని, సూచించారు.ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ యూత్ ప్రెసిడెంట్ పెదపెట్ల పవన్ కళ్యాణ్, మండల భారతీయ జనతా పార్టీ సెక్రటరీ ఉయి కారత్తయ్య (రత్నం,) జనసేన మండల సహాయ కార్యదర్శి మాచర్ల వేణుబాబు, జనసేన యూత్ నాయకులు చింతకాయల భవాని శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ కార్యనిర్వహక కమిటీ చైర్మన్‌గా నాగబాబు నియామకం పై హర్షాతిరేకాలు

### నాగబాబుకు శుభాకాంక్షలు తెలిపిన పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు





**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రీన్ కార్యనిర్వహక కమిటీ చైర్మన్‌గా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు నియమితులు కావడం పట్ల గొల్లప్రోలు పట్టణ జనసేన శ్రేణులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నియామకంపై గొల్లప్రోలు జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు స్పందిస్తూ, కొణిదెల నాగబాబుకు తన తరపున, పట్టణ జనసేన నాయకులు, కార్యకర్తల తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మామిడాల సూరిబాబు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ, హరిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ గ్రీన్ కార్యనిర్వహక కమిటీని ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన కమిటీకి నాగబాబు నేతృత్వం వహించడం అత్యంత శుభపరిణామమని ఆయన కొనియాడారు.నాగబాబుకు ఉన్న నాయకత్వ లక్షణాలు, సామాజిక స్పృహ పర్యావరణ రంగానికి ఎంతో మేలు చేకూరుస్తాయని సూరిబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన సమర్థవంత మైన దిశా నిర్దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పర్యావరణ పరిరక్షణ లో దేశంలోనే అగ్ర గా మిగా నిలుస్తుందని, హరిత విప్లవంలో మరిన్ని అద్భుత ప్రగతి మైలురాళ్లను అందు కుంటుందని ధీమా వ్యక్తం చేశారు. నాగబాబు నియామ కంతో గొల్లప్రోలు పరిసర ప్రాంతాల్లోని జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానుల్లో కొత్త ఉత్సాహం నెలకొందని, పార్టీకి మరింత మైలేజ్ వస్తుందని స్థానిక నాయకులు పేర్కొన్నారు.

# చదువులో సత్తా పోలీసు కుటుంబాలకు గర్వకారణం

## 24 మంది విద్యార్థులకు 3.43 లక్షల రూపాయల మెరిట్ స్కాలర్‌షిప్‌లు

**బాపట్ల ఆగస్టు 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** విధుల్లో పోలీసుల నిరంతర సేవలకు తోడు.. వారి పిల్లలు చదువుల్లో ప్రతిభ చాటుతూ కుటుంబాలకు గర్వకారణంగా నిలుస్తున్నారు. 2024,25 విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 24 మంది పోలీసు సిబ్బంది పిల్లలకు పోలీస్ వెల్ఫేర్ విభాగం ద్వారా 3.43 లక్షల రూపాయల మెరిట్ స్కాలర్‌షిప్‌లు మంజూరయ్యాయి. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ విద్యార్థులను అభినందించి స్కాలర్‌షిప్‌లను అందజేశారు. పదో తరగతి అనంతరం ఉన్నత చదువులకు వెళ్తున్న వారు 8 మంది, ఇంటర్మీడియట్‌లో 8 మంది, బీటెక్‌లో 6 మంది, ఎంబీబీఎస్, నీట్‌లో ప్రతిభ చూపిన వారు ఇద్దరు ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. పోలీసు కుటుంబాల్లోని విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడమే స్కాలర్‌షిప్‌ల ఉద్దేశమన్నారు. స్కాలర్‌షిప్ కంటే ముఖ్యంగా దాని వెనుక ఉన్న ప్రోత్సాహాన్ని గుర్తించి, మరింత ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేయాలని విద్యార్థులకు సూచించారు. వైద్యం, ఇంజనీరింగ్, సైన్స్, సాఫ్ట్‌వేర్, సివిల్ సర్వీసెస్. ఏ రంగాన్ని ఎంచుకున్నా లక్ష్యంపై స్పష్టత, నిరంతర శ్రమ, పట్టుదల ఉంటే విజయాన్ని అందుకోవచ్చన్నారు. ఎదురయ్యే వైఫల్యాలతో నిరుత్సాహపడకుండా వాటిని అనుభవాలుగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. మంచి మార్కులు, ఉన్నత ఉద్యోగం సాధించడమే విజయానికి కొలమానం కాదని. సమాజానికి ఉపయోగపడే విలువలు కలిగిన వ్యక్తిగా ఎదగడమే అసలైన విజయం అని ఎస్పీ పేర్కొన్నారు. పోలీసు సిబ్బంది పిల్లలు వివిధ ఉన్నత రంగాల్లో రాణించడం శాఖకు గర్వకారణమన్నారు. పోలీసు సిబ్బంది సంక్షేమానికి జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రాధాన్యత ఇస్తోందని, సమస్యల పరిష్కారానికి ఈ-ఆఫీస్ విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చామని ఎస్పీ తెలిపారు. సిబ్బంది తమ సమస్యలను పోలీస్ స్టేషన్ నుంచే జిల్లా కార్యాలయానికి పంపే అవకాశం ఉందని, వాటిని సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎల్.సుధాకర్, అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.







## సేవల్లో నిబద్ధతకు గుర్తింపు తహసిల్దార్ సలీమాకు అభినందనలు



**బాపట్ల ఆగస్టు 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రజలకు అందిస్తున్న సేవల్లో నిబద్ధత, సమర్థతకు గుర్తింపుగా పంద్రాగస్టు వేడుకల్లో ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసా పత్రం, షీల్డ్ అందుకున్న బాపట్ల తహసిల్దార్ సలీమాకు సహచర అధికారులు అభినందనలు తెలిపారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ, ఎస్పీ బి.ఉమామహేశ్వర్ చేతుల మీదుగా ఆమె పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తహసిల్దార్ సలీమాను పుష్పగుచ్ఛాలతో అభినందించి, ప్రజా సేవలో ఇదే స్ఫూర్తితో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. విధుల పట్ల బాధ్యత, ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవతో పనిచేస్తూ మరిన్ని ఉన్నత స్థాయికి చేరుకోవాలని అభిలషించారు. మరోవైపు బాపట్ల మండల స్థాయిలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో తహసిల్దార్ సలీమా ప్రజల నుంచి వినతులు, సమస్యలను స్వీకరించారు. భూ సంక్షేమ, రెవెన్యూ తదితర అంశాలకు సంబంధించి ప్రజలు అందించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులతో పరిశీలించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిని బాధ్యతగా పరిశీలించి, నిబంధనల పరిధిలో సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం దగ్గుబాటి సురేష్, మండల వ్యవసాయ అధికారి శారద, సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ ఫణికుమార్, అంగన్వాడి సూపర్వైజర్ శశిదేవి, తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు డివిజన్ కేంద్రంలో లోన లాఖరున జాబ్ మేళ.

ఎస్.ఐ.కే.శంకర్ రావు వెల్లడి.



**అనంతగిరి మండలం. ఆగస్టు 17. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా.పాడేరు డివిజన్ కేంద్రంలో గిరిజన ప్రాంత గిరిజన నిరుద్యోగ యువతకు ప్రైవేట్ కార్పొరేట్ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెలాఖరులో జిల్లా కేంద్రమైన పాడేరు లో భారీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు అనంతగిరి ఎస్సై కె.శంకర్రావు తెలిపారు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆధ్వర్యంలో ఉపాధి మేళ జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. జాబ్ మేళలో 35. ఏళ్ల లోపు వయసు ఉండి అర్హత కలిగిన యువకులకు అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని. ఎస్.ఐ తెలిపారు ఉద్యోగం పై ఆసక్తిగల అభ్యర్థులు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో లేదా మీ పంచాయతీ పరిధిలో ఉన్న సచివాలయంలో ఉన్న జి.ఎం. ఎస్.కె (మహిళా పోలీస్)లను సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఎస్.ఐ స్పష్టంచేశారు.

# ఎల్నినో ఆధారిత ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికపై రైతు సదస్సు

- డాక్టర్ కే రాఘవేంద్ర చౌదరి



**ఎమ్మిగనూరు,ఆగస్టు 17 (ప్రజాజ్యోతి):** ప్రస్తుత ఎల్నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగు, పంటల నిర్వహణపై అవగాహన కల్పించేందుకు కృషి విజ్ఞాన కేంద్రం, బనవాసిలో మంగళవారం ఉదయం 10:30 గంటలకు రైతు సదస్సు, ప్రదర్శన నిర్వహిస్తున్నామని డాక్టర్ కే రాఘవేంద్ర చౌదరి తెలిపారు. ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్‌సీడ్స్ రీసెర్చ్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ పామ్ రీసెర్చ్ క్రీడ సంస్థలకు చెందిన డైరెక్టర్లు, ప్రిన్సిపల్ సైంటిస్టులు, శాస్త్రవేత్తలు పాల్గొననున్నారు. అలాగే ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, నంద్యాలకు చెందిన శాస్త్రవేత్తలు కూడా హాజరుకానున్నారు. ఎల్నినో ప్రభావంతో ఏర్పడే ప్రతికూల వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు చేపట్టాల్సిన ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక, పంటల నిర్వహణ, శస్యరక్షణ చర్యలు, వాతావరణ ఆధారిత వ్యవసాయ సాంకేతికతలు, పంటలను ప్రతికూల వాతావరణం నుంచి కాపాడుకునే పద్ధతులపై నిపుణులు సమగ్రంగా అవగాహన కల్పించనున్నారు. రైతులు సదస్సుకు హాజరై ఎల్నినో ప్రభావంతో పంటలపై ఏర్పడే సమస్యలు, ప్రత్యామ్నాయ పంటల ఎంపిక, సాగు విధానాలు, శస్యరక్షణ చర్యలకు సంబంధించిన సందేహాలను నిపుణులతో చర్చించి నివృత్తి చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

## కొత్త హాస్టల్ భవనాలు నిర్మించాలి

ఐటిడిఎ పిఓ కు వినతిపత్రం-




**బుట్టాయగూడెం ఆగస్టు 17((ప్రజాజ్యోతి):**-జీలుగుమిల్లి మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అనుబంధంగా ఉన్న ఎస్టీ బాలుర కళాశాల హాస్టల్ కు కొత్త హాస్టల్ భవనాలు నిర్మించాలని సోమవారం కెఆర్ పురం ఐటిడిఏ కార్యాలయం దగ్గర ఐటిడిఏ పిఓ కె రాములు నాయక్ కు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ భూషణం, జిల్లా ప్రధాన కార్యదర్శి బన్నె వినోద్ మాట్లాడుతూ జీలుగుమిల్లి మండల కేంద్రంలో ఎస్టి బాయ్స్ కాలేజ్ హాస్టల్ సదుపాయం లేకపోవడం తక్కువమంది విద్యార్థులు కళాశాలలో జాయిన్ అయ్యే వారని అన్నారు. పి డి ఎస్ యు విద్యార్థి సంఘంగా విద్యార్థులతో కలిసి హాస్టల్ సదుపాయం ఏర్పాటు చేయాలని అధికారులను ప్రజాప్రతినిధులను కోరడం జరిగిందన్నారు. దీని ఫలితంగా ఐటిడిఎ అధికారులు గత రెండు సంవత్సరాల నుండి కళాశాల తరగతి గదులలో హాస్టల్ సౌకర్యం ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నారన్నారు. అయితే ప్రస్తుతము విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో వారికి హాస్టల్ గదులు సరిపోవడం లేదన్నారు. అలాగే కళాశాల తరగతి గదులు సరిపోవడం లేదన్నారు. పబ్లిక్ పరీక్షల సమయంలో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. విద్యార్థులకు కళాశాలకు దగ్గరగా అందుబాటులో కొత్త హాస్టల్ భవనాలు నిర్మించాలని ఐటిడిఎ పిఓ ను కోరారు

# బేతంచర్ల నగర పంచాయతీ ఉద్యోగులకు ఘన సన్మానం



**బేతంచర్ల:ఆగస్టు 17(ప్రజా జ్యోతి)** ఉత్తమ సేవలందించి జిల్లా స్థాయిలో అవార్డులు పొందిన బేతంచర్ల నగర పంచాయతీ ఉద్యోగులను సోమవారం నగర పంచాయతీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ, మెజిస్ట్రేట్ చేతుల మీదుగా ,ఉత్తమ ఉద్యోగి అవార్డులు అందుకున్న సీనియర్ అకౌంటెంట్ సురేఖ, అసిస్టెంట్ ఇంజనీర్ మధుతేజ, సానిటరీ ఇన్స్పెక్టర్ మధు, మెప్మా కోఆర్డినేటర్ ఇద్రూస్ భాషలను నగర పంచాయతీ కమిషనర్ ప్రసాద్ సత్కరించి అభినందించారు. అలాగే గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న నాన్-పబ్లిక్ హెల్త్ వర్కర్ నాగరాజును కూడా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమిషనర్ హరి ప్రసాద్ మాట్లాడుతూ.. ఉద్యోగులు నిబద్ధతతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి జిల్లా స్థాయిలో గుర్తింపు పొందడం నగర పంచాయతీకి గర్వకారణమన్నారు. అవార్డులు పొందిన ఉద్యోగులు ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరింత సమర్థవంతంగా పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రామాంజనేయులు, తిరుమలేష్ చౌదరి, పేట్రావలి చౌదరి, పాల శేఖర్ చౌదరి, గర పంచాయతీ అధికారులు, కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొని అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు.

## జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో చింతాడకు ఊరట

- చింతాడ తో సహా 26 మందికి బెయిల్ మంజూరు



**ఆమదాలవలస ,ప్రజాజ్యోతి న్యూస్:** ఆమదాలవలస జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో వైఎస్ఆర్‌సీపీ నియోజకవర్గ ఇంఛార్జి చింతాడ రవికుమార్ ఊరట లభించింది. వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి జిల్లా పర్యటన నేపథ్యంలో విధుల్లో ఉన్న మహిళా ఎస్. ఐ పట్ల అనుచితంగా ప్రవర్తించారనే కేసు లో చింతాడ తో సహా 26 మందికి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. అంపోలు సబ్ జైల్లో కస్టడీలో ఉన్న 27 మందిలో మొదటిసారిగా 14 (చింతాడ రవికుమార్ తో సహా) వారిని శుక్రవారం పోలీస్ కస్టడీలో విచారణ జరిపి తిరిగి జైలుకు పంపించారు. మిగిలిన 11 మందిని ఆదివారం నుంచి సోమవారం వరకు పోలీస్ విచారణ జరిపి సోమవారం వైద్య పరీక్ష అనంతరం మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి తిరిగి సబ్ జైలుకు తరలించారు. వీరి వెరిఫికేషన్లు తీర్పు ఇప్పటివరకు రిజర్వులో ఉంది. సోమవారం వారి 27 మందికి బెయిల్ మంజూరు చేస్తున్నట్లు జూనియర్ సివిల్ జడ్జి తీర్పు వెలువరించారు.

# రైతులకు సకాలంలో సాగునీరు అందించకపోతే పెద్ద ఎత్తున పోరాటానికైనా సిద్ధం





అఖిల భారత కిసాన్ మహాసభ సంఘం

హాలహర్వి తహశీల్దార్ కార్యాలయం నందు రైతులు ధర్నా

**హాలహర్వి ఆగస్టు 17, ప్రజాజ్యోతి :-** హాలహర్వి మండలం తాహశీల్దార్ కార్యాలయం నందు రైతులు ధర్నా సోమవారం అఖిల భారత కిసాన్ మహాసభ సంఘం ఆధ్వర్యంలో తాహశీల్దార్ యం. ఓ ప్రసాద్ కు వినతి పత్రం సమర్పించారు. తాహశీల్దార్ మాట్లాడుతూ ఈ సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ సందర్భంగా సిపిఐ యంయల్ లిబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు బోయ మునిస్వామి మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం అంటేనే కరువు, కరువు అంటేనే ఆలూరు నియోజకవర్గం ఏర్పడుతుంది. ఈ ప్రాంతంలో వర్షాలు లేక రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా హాలహర్వి, హొళగుంద మండలాల పరిధిలోని ఎల్ఎల్‌సీ ఆయకట్టు కింద తొలకరి వర్షాలకు రైతులు ఎంతో ఆశతో వేలాది ఎకరాల్లో పత్తి, మిరప పంటలను సాగు చేశారన్నారు. కాలువ నీరు వస్తుందని నమ్ముకున్న రైతన్నలకు నేడు నిరాశే ఎదురవుతోందన్నారు. ఎల్ఎల్‌సీ కాలువలో కర్ణాటక వాటా నీరు మాత్రమే ప్రవహిస్తోందని సాకు చూపుతూ సరిహద్దు బాపురం, 121, 155 కి.మీల వద్ద గేట్లు దించి, ఇసుక బస్తాల అడ్డుకట్టలతో ఆంధ్ర భూభాగంలోకి చుక్క నీరు రాకుండా బంధించారని, దీనివల్ల పంటలు కళ్లముందే ఎండుముఖం పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నీటిని విడుదల చేయించి రైతులకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎల్ఎల్‌సీ కాలువ ద్వారా సరిహద్దు గ్రామాలకు పూర్తిస్థాయి సాగు, తాగునీరు అందేలా చేయాలని, లేనిపక్షంలో అఖిల భారత కిసాన్ మహాసభ సంఘం ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పచ్చారపల్లి, బాపురం, నిట్రవట్టి, గూళ్యం, విరుపాపురం. రైతులు కృష్ణప్ప, ప్రకాష్, రాజశేఖర్ రెడ్డి, పాండురంగారెడ్డి గుమ్మానూర్ లక్ష్మీకాంత్, గంగాధర్, నాగరాజు, నాగ మంజునాథ్ గౌడ్ విరుపాక్షి రెడ్డి మహబూబ్ బాషా, దస్తగిరి, రమేష్ శివకుమార్ పాల్గొన్నారు.

## నాణ్యమైన నీటితో ప్రజారోగ్యానికి భరోసా

శుద్ధ జల ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు



**బాపట్ల ఆగస్టు 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన తాగునీటిని అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. బాపట్ల రూరల్ మండలం నందిరాజు తోటలో లక్ష్మీనివాసరావు, నాగలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాగలక్ష్మి శుద్ధ జల ప్లాంట్‌ను సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తాగునీటి విషయంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని నిర్వాహకులకు సూచించారు. ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న అంశం కావడంతో శుద్ధ జల ప్లాంట్ నిర్వాహకులు నిరంతరం నాణ్యతా ప్రమాణాలను పాటించాలని అన్నారు. ప్రజలకు అందుబాటు ధరలో స్వచ్ఛమైన నీటిని అందిస్తూ విశ్వాసాన్ని పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాత జయప్రకాష్ నారాయణ, కందుల బాల కోటేశ్వరరావు, పరిశా గోపి, జంపని చలమయ్య, బలగాని శ్రీను, అనగాని బుల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

## యాక్సిడెంట్లో మరణించిన డి శ్రీనివాసులు కు అండగా నిలిచిన టిడిపి నాయకులు






**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** ఈ రోజు గుంతకల్ నియోజకవర్గంలో గుత్తి పామిడి ఇంచార్జి గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాలు మేరకు మామూడూరు గ్రామంలో ఇ. శ్రీనివాసులు అనే వ్యక్తి యాక్సిడెంట్ లో మరణించారు ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ ఖ. ప్రభాకర్ చౌదరి గారు ఆ కుటుంబానికి 1,00,000 లక్ష రూపాయలు అందచేశారు. ఆ తరువాత కుటుంబసభ్యులు సన్మానం చేయడం జరిగినది.

# ఘనంగా ఏపీఆర్డీసీ డైరెక్టర్ వెన్నా శివ జన్మదిన వేడుకలు

--కత్తిపూడి మల్లిఖార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు
--పలు చోట్ల అభిమానుల సమక్షంలో కేక్ కటింగ్
--వెన్నా శివకు నాయకులు,అభిమానులు,ప్రజాప్రతినిధుల శుభాకాంక్షలు
--పూలమాలలతో ముంచెత్తిన అభిమానులు
--ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్ష



**కాకినాడ జిల్లా ఆగస్టు 17(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** శంఖవరం మండలం కత్తిపూడిలో రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ జన్మదిన వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు. భ్రమరాంబిక సమేత శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వెన్నా శివ స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం పలు ప్రాంతాల్లో అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.అభిమానులు వెన్నా శివను పూలమాలలతో ముంచెత్తి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు,అభిమానులు వెన్నా శివకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.కత్తిపూడి సొసైటీ చైర్మన్ గాబు కృష్ణమూర్తి,టౌన్ అధ్యక్షులు కేలంగి జన,మాజీ ఎంపీటీసీలు సాదనాల లక్ష్మీబాబు,కంచిబోయిన శ్రీను,టీడీపీ నాయకులు వీర్ల సూరిబాబు, బొమ్మిడి సత్తిబాబు,రాజాల చిట్టిబాబు,కొయ్యా రమణ, మండల యూత్ ప్రెసిడెంట్ గాబు శివ,యువ నాయకులు జ్యోతుల శివ, రౌతు శివ, ఉల్లి చక్రధర్,గాబు రాజేష్, నాయుడు సూరిబాబు,కీర్తి మురళి,కోలా వెంకట్,గ్రంధి చక్రి, ఉరుకుట్టి శివదుర్గ తదితరులు కార్యక్రమంలో పాల్గొని వెన్నా శివకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాల్లో ముందుండే వ్యక్తిగా వెన్నా శివకు మంచి గుర్తింపు ఉందని పేర్కొన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా తాను నమ్ముకున్న పార్టీ పట్ల నిబద్ధతతో కొనసాగుతూ,తనను నమ్ముకున్న వారి కోసం అండగా నిలిచే వ్యక్తిత్వం వెన్నా శివ సొంతమన్నారు.దివంగత వరుపుల రాజాకు అత్యంత సన్నిహితుడిగా,ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ప్రధాన అనుచరుల్లో ఒకరిగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారని తెలిపారు.వెన్నా శివ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని,భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందాలని అభిమానులు ఆకాంక్షించారు. ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

# ఘనంగా ఏపీయూడబ్ల్యూజే 70వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

--జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తహసీల్దార్‌కు వినతిపత్రం
--రోగులకు పండ్లు,రొట్టెల పంపిణీతో సేవా కార్యక్రమం
--సమిష్టి పోరాటంతో జర్నలిస్టుల సమస్యలకు పరిష్కారం
--అడపా వెంకట్రావు



**కాకినాడ జిల్లా ఆగస్టు 17 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో ఏపీయూడబ్ల్యూజే 70వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర సమితి సభ్యుడు అడపా వెంకట్రావు జెండా ఆవిష్కరించారు.నియోజకవర్గ పరిధిలోని జగ్గంపేట,గండేపల్లి,కిర్లంపూడి,గోకవరం మండలాలకు చెందిన నాయకులు, సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు.స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు.ఏపీయూడబ్ల్యూజే జెండాలు రెపరెపలాడుతుండగా.. 'ఏపీయూడబ్ల్యూజే జిందాబాద్', 'జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి' అంటూ నినాదాలు మారుమోగాయి.అనంతరం తహసీల్దార్ జేవీఆర్ రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు.జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పంపిణీ,రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్,హెల్త్ స్కీమ్ అమలు,ప్రమాద బీమా సౌకర్యం కల్పించడం, జర్నలిస్టులపై భౌతిక దాడులను అరికట్టడం వంటి సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రంలో కోరారు.అనంతరం గండేపల్లి మండలం జెడ్ రాగంపేట ప్రభుత్వ ఆసుపత్రి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు,రొట్టెలు పంపిణీ చేశారు.సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రణీత్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అడపా వెంకట్రావు మాట్లాడుతూ.. ఏపీయూడబ్ల్యూజే 70వ వార్షికోత్సవ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు కవి స్వాతి ప్రసాద్ ఆదేశాల మేరకు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.70 సంవత్సరాలుగా జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధన కోసం యూనియన్ నిరంతరం కృషి చేస్తోందన్నారు.సమర్థవంతమైన నాయకత్వంతో జర్నలిస్టుల యూనియన్ పటిష్టంగా ముందుకు సాగుతోందన్నారు. జర్నలిస్టులంతా సమిష్టిగా ఉద్యమిస్తే ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ప్రతి సమస్యకు పరిష్కారం సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పెనుగాడి సూరిబాబు జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి చిక్కాల మణికంఠ, నియోజకవర్గ కార్యదర్శి చింతల రాంబాబు, వెలిది వెంకటరత్నం,నేదూరి శ్రీధర్, రాయుడు సూర్య ప్రకాశరావు, కాపవరపు భాస్కరరావు, అలమండ శ్రీనివాసరావు, పాండురంగారావు,గండే నాని, సుంకర శ్రీనివాసరావు,వట్టూరి వీరబాబు,వల్లభశెట్టి శ్రీనివాస్, ఎల్ శ్రీనివాస్, బొదిరెడ్డి దుర్గారావు,మొల్లేటి సాంబశివ, మధు రిషిరామ్,రమ్య,అరుణ తదితర ఏపీయూడబ్ల్యూజే సభ్యులు పాల్గొన్నారు.

# మాటుమామిడి వద్ద రోడ్డు ప్రమాదం

**రహదారిపై మూడు రోజులుగా పడి ఉన్న వెదురు చెట్టు బైక్ అదుపుతప్పి యువతి మృతి**
**రోడ్లు, భవనాల శాఖ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమంటున్న స్థానికులు**
**దర్యాప్తు చేపట్టిన మారేడుమిల్లి పోలీసులు**



కారం సౌజన్య (22)
రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువతి (ఫైల్ ఫోటో)

**మారేడుమిల్లి, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా మారేడుమిల్లి మండలంలోని మారేడుమిల్లి--రంపచోడవరం ప్రధాన రహదారిపై మాటుమామిడి వంతెన సమీపంలో సోమవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రధాన రహదారిపై గత మూడు రోజులుగా పడి ఉన్న వెదురు చెట్టు ప్రమాదానికి కారణమైందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న కారం సౌజన్య (22) మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎటపాక మండలం తాటాకులగూడెంకు చెందిన బొర్రా గౌతమ్ గోకవరం మండలంలో మీషో కొరియర్ బాయ్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం ఉదయం భద్రాచలం నుంచి గోకవరం వైపు పల్సర్ ఎన్ఎస్ బైక్‌పై వెళ్తుండగా మాటుమామిడి వంతెన సమీపంలో రహదారిపై అడ్డంగా పడి ఉన్న వెదురు చెట్టు కనిపించింది. ఈ క్రమంలో బైక్ అదుపుతప్పి ప్రమాదానికి గురైనట్లు తెలుస్తోంది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కారం సౌజన్య మృతి చెందినట్లు సమాచారం. ఆమె గోకవరం మండలంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్నట్లు తెలిసింది. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, బంధువులు విషాదంలో మునిగిపోయారు.

**ప్రమాదానికి కారణం ఎవరు?**

ప్రధాన రహదారిపై మూడు రోజులుగా వెదురు చెట్టు పడి ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతోనే ప్రమాదం జరిగిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రహదారిపై అడ్డంకులు ఉన్న విషయాన్ని అధికారులు ముందుగానే గుర్తించి తొలగించి ఉంటే ప్రమాదాన్ని నివారించే అవకాశం ఉండేదని పేర్కొంటున్నారు. రహదారుల భద్రతపై సంబంధిత శాఖలు నిర్లక్ష్యం వీడి తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.పోలీసుల దర్యాప్తు ప్రమాద ఘటనపై మారేడుమిల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మారేడుమిల్లి ఇన్‌చార్జి ఎస్ఐ రాజ్‌కోటి ఆధ్వర్యంలో ప్రమాదానికి గల కారణాలు, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. రహదారిపై పడి ఉన్న వెదురు చెట్టు కారణంగానే ప్రమాదం జరిగిందా? లేక ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా? అనే కోణంలో విచారణ కొనసాగిస్తున్నారు.

## విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి

-- ఏఐఎస్ఎఫ్




**కోసిగి, ఆగస్టు 17 ప్రజా జ్యోతి**కోసిగి మండలం చిన్న బొంపల్లి, పెద్ద బొంపల్లి, చింతకుంట, పల్లెపాడు గ్రామాల విద్యార్థులకు ఆర్‌టిసి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా చేసి తహసీల్దార్ వేణుగోపాల్ కి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు యస్. ఈరేష్ రామ్మూర్తి మాట్లాడుతూ, మాట్లాడుతూ చిన్న బొంపల్లి, పెద్ద బొంపల్లి చింతకుంట, పల్లెపాడు గ్రామాల నుంచి ప్రతిరోజూ వందలాది మంది విద్యార్థులు చదువుకోవడానికి సమీప పట్టణాలు, మండల కేంద్రాలకు వెళ్తున్నారని తెలిపారు. సరైన సమయానికి బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల విద్యార్థులు సకాలంలో పాఠశాలలు, కళాశాలలకు చేరుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బస్సు సమయానికి లేకపోవడంతో ప్రత్యమ్యంగా ఆటోల్లో పరిమితికి మించి విద్యార్థులు ప్రమాదకర రీతిలో ప్రయాణించాల్సి వస్తోందని పేర్కొన్నారు. మరోపక్క మహిళా విద్యార్థులు బస్సులు సమయానికి రాకపోవడంతో ఇంటికి చేరుకోలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అదేవిధంగా విద్యార్థుల విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తు, రక్షణను దృష్టిలో ఉంచుకుని సంబంధిత రవాణా శాఖ, ఆర్‌టిసి అధికారులతో మాట్లాడి వెంటనే ఈ గ్రామాలకు విద్యార్థి బస్సు సౌకర్యం పునరుద్ధరించాలని అధికారులను కోరారు. లేనిపక్షంలో బస్సులను అడ్డుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు ఆనంద్,రాజ్, సంతోష్, భీమారెడ్డి, మల్లికార్జున, రామంజి, అజయ్,ఆనంద రెడ్డి అశోక్ రెడ్డి,అశోక్,నరేంద్ర,జీవన్ స్పందించిన మండల తహసిల్దార్ గారు ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## పెద్దాపురంలో ఘనంగా ఏపీయూడబ్ల్యూజే 70వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**కాకినాడ జిల్లా ఆగస్టు 17 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)**పట్టణంలో ఏపీయూడబ్ల్యూజే 70వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఐజేయూ సభ్యుడు రాకుర్తి రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.స్థానిక రామారావుపేటలో యూనియన్ పతాకాన్ని రాకుర్తి రాంబాబు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకమన్నారు.యూనియన్ బలోపేతంతో పాటు పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.యూనియన్ సీనియర్ నాయకులు పి వీరభద్ర వర్మ,ఎలిశెట్టి సత్యన్నారాయణ మాట్లాడుతూ జిల్లాలోని పాత్రికేయులందరికీ పూర్తి స్థాయిలో అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు సత్వరమే ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని పెద్దాపురం ఆర్డీవో కార్యాలయంలో సమర్పించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కోశాధికారి చవ్వాకుల ఈశ్వరరావు,కార్యవర్గ సభ్యులు గోవిందలపూడి సుబ్రహ్మణ్యం, ఎస్పీఎస్ వినాయక్,బిక్కిన వెంకట్,ఎన్ శ్రీరామ్,రాయవరపు వీరబాబు,బొదిరెడ్డి బుజ్జిబాబు, పోలవరపు గోపాలకృష్ణ,డోకల రామవీరభద్రం,సిద్దిరెడ్డి సూరిబాబు,ఫర్ ది పీపుల్ ఫౌండేషన్ చైర్మన్ గుణ్ణం లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## వైవీయూ ఉర్దూ విభాగానికి పుస్తక వితరణ





కడప జిల్లా ఖాజీపేటలోని ఆస్తానయే ముంతాజియా పీఠాధిపతి హజరత్ మహమ్మద్ మునీమ్ అలీషా అల్ ముంతాజి చిష్టి అల్ ఖాదరి ఇటీవల తన పీఠంలో రూపొందించి ఆవిష్కరించిన 'గుల్‌దస్తయే ముంతాజియా' పుస్తకాలను యోగి వేమన విశ్వవిద్యాలయం ఉర్దూ విభాగానికి అందజేశారు.ఉర్దూ విభాగాధిపతి ఆచార్య రియాజున్నిసా సమక్షంలో పుస్తకాలను గ్రంథాలయ బాధ్యులు డాక్టర్ ఖాజాపీర్‌కు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఖాజాపీర్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయ ఉర్దూ విభాగానికి పుస్తకాలను వితరణ చేసిన పీఠాధిపతి మహమ్మద్ మునీమ్‌కు ఉర్దూ విభాగం తరపున కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. ఈ పుస్తకాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచి వారిలో సాహిత్య అభిలాషను పెంపొందించేందుకు కృషి చేస్తామని అన్నారు.పీఠాధిపతి మహమ్మద్ మునీమ్ మాట్లాడుతూ ఉర్దూ విభాగానికి అందజేసిన ఈ పుస్తకాలు విద్యార్థుల భాషాభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ పుస్తకాలను చదివి సాహిత్యంపై ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సర్దార్ సాహిల్, డాక్టర్ నాజమున్నిసా, రిహానా పర్వీన్, ఇంతియాజ్ అహ్మద్, బహుభాషా కవి షేక్ అబ్దుల్ సత్తార్ ఫైజీ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి





మేడువాయిలో పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా అవగాహన సదస్సు
ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎటపాక సీఐ వి. కృష్ణ, ఎస్ఐ జి. అప్పలరాజు

**సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి**

**మేడువాయిలో ఎటపాక పోలీసుల అవగాహన సదస్సు**

**మైనర్లు వాహనాలు నడపడం నేరం..హెల్మెట్ తప్పనిసరి**

**పిల్లల భవిష్యత్‌ను సెల్‌ఫోన్‌కు బలి చేయొద్దని సూచన**

**ఎటపాక, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి):** మాదకద్రవ్యాలు, గంజాయి వంటి మత్తు పదార్థాలకు యువత, విద్యార్థులు దూరంగా ఉండాలని ఎటపాక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి. కృష్ణ, ఎటపాక ఎస్ఐ జి. అప్పలరాజు సూచించారు. పోలవరం జిల్లా చింతూరు సబ్‌డివిజన్ పరిధిలోని ఎటపాక మండలం మేడువాయి గ్రామంలో సోమవారం సాయంత్రం పోలీసుల ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వి. కృష్ణ, ఎస్ఐ జి. అప్పలరాజు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్‌ను నాశనం చేయడంతో పాటు కుటుంబాలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని తెలిపారు. గంజాయి తదితర మత్తు పదార్థాల అక్రమ రవాణా, వినియోగానికి దూరంగా ఉండాలని గ్రామస్తులకు సూచించారు. అదేవిధంగా మహిళల భద్రత పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, మహిళలు, బాలికలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సెల్‌ఫోన్ వినియోగానికి పిల్లలు బానిసలుగా మారకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. అతిగా సెల్‌ఫోన్ వినియోగించడం వల్ల విద్యార్థుల చదువులు, ఆరోగ్యం, భవిష్యత్‌పై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరించారు.మైనర్లు ద్విచక్ర వాహనాలు నడపడం నేరమని, తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రహదారి ప్రమాదాల నివారణకు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింకులకు స్పందించవద్దని సూచించారు. వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు, రహస్య సంకేతాలు ఇతరులకు వెల్లడించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, మంచి ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు, గౌరవం తీసుకురావాలని పోలీసులు సూచించారు. గ్రామ ప్రజలు, యువత, విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకుని బాధ్యతాయుత పౌరులుగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎటపాక పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు, యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముంపు మండలాల సమస్యలు తేల్చకుంటే పోరుబాటే

**ఆగస్టు 26న చింతూరు ఐటీడీఏ ముట్టడి సెప్టెంబర్ 1న ఢిల్లీలో రైతు ధర్నాను జయప్రదం చేయండి**

**సీపీఐ రాష్ట్ర సమితి సభ్యురాలు కందుకూరి స్వర్ణ పిలుపు**

**ఎటపాక ఆగస్టు 17 (ప్రజాజ్యోతి):** పోలవరం ప్రాజెక్టు కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేసిన నాలుగు ముంపు మండలాల ప్రజల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే పరిష్కరించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యురాలు కందుకూరి స్వర్ణ డిమాండ్ చేశారు. ఎటపాక మండలం గన్నవరం గ్రామం నుంచి సోమవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. నిర్వాసితుల హక్కుల సాధన కోసం ఈ నెల 26న చింతూరు ఐటీడీఏ వద్ద నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని, సెప్టెంబర్ 1న ఢిల్లీలో జరిగే జాతీయ రైతు ధర్నాలో ముంపు బాధితులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. పోలవరం ప్రాజెక్టును 45o కాంటూర్ వరకు నిర్మిస్తూ, పరిహారాన్ని మాత్రం 41o కాంటూర్ వరకే పరిమితం చేస్తామని ప్రకటించడం గిరిజనులను తీవ్రంగా నష్టపరచడమేనని స్వర్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండేళ్ల క్రితం ముంపు భూములకు గ్రామసభలు నిర్వహించి నోటిఫికేషన్లు ఇచ్చినా ఇప్పటివరకు పరిహారం చెల్లించలేదన్నారు. భూ రికార్డుల్లో మార్పులు చేయకపోవడంతో రైతులు అన్నదాత సుఖీభవ పథకం, ఎరువుల ప్రయోజనాలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాచలం సరిహద్దు గ్రామాల్లోని పోడు భూముల సమస్యను కూడా పరిష్కరించాలని కోరారు.

**ప్రధాన డిమాండ్లు ఇవే..**

కూనవరం, వి.ఆర్.పురం, చింతూరు మండలాల్లోని అసైన్డ్, పోడు భూములకు కుక్కునూరు, వేలేరుపాడు తరహాలో పూర్తి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖాళీ చేయించే రోజును కటాఫ్ తేదీగా నిర్ణయించి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందించాలని కోరారు. ఎటపాక మండలంలో మరణించిన రైతుల వారసుల భూ రికార్డులను సవరించి అన్నదాత సుఖీభవ, డీఏపీ, యూరియా ఎరువులు అందించాలని తెలిపారు. కాంటూర్ లెవల్స్‌తో సంబంధం లేకుండా ముంపు భూములు, గ్రామాలకు పరిహారం చెల్లించాలని, 2027 నాటికి ప్రాజెక్టులో నిల్వ చేసే నీటి మట్టం, వర్షాకాలం, వేసవిలో గోదావరి నీటిమట్టాలపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేదలందరికీ పక్కా గృహాలు, అర్హులకు పింఛన్లు, గత రెండేళ్లలో మరణించిన వారి కుటుంబాలకు ఎన్టీఆర్ బీమా కింద రూ.2 లక్షలు, ముంపు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేయాలని కోరారు..45o కాంటూర్ పరిధిలోని ముంపు గ్రామాల ప్రజలకు తక్షణ సహాయంగా రూ.10 వేలు చెల్లించాలని, మహిళలకు నెలకు రూ.1,500 చొప్పున బకాయిలను వెంటనే జమ చేయాలని, నిరుద్యోగ భృతి రూ.3 వేలు అందించాలని డిమాండ్ చేశారు. అచ్యుతాపురం వాగు కాలువల మరమ్మతులు చేపట్టి, వరదల్లో ధ్వంసమైన గుండాల--కూనవరం ప్రధాన రహదారిని పునర్నిర్మించాలని కోరారు. డ్వాక్రా మహిళలకు రుణాల విషయంలో వయోపరిమితిని 75 ఏళ్లకు పెంచి బ్యాంకు రుణాలు అందించాలని స్వర్ణ ప్రభుత్వాన్ని కోరారు. ముంపు బాధితుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే ఆందోళనలను మరింత ఉద్ధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు.



ఏపీ సీపీఐ రాష్ట్ర సమితి సభ్యురాలు కందుకూరి స్వర్ణ పిలుపు

# ప్రతి పిటిషన్‌ను నిర్ణీత సమయంలో పరిశీలించి పరిష్కరించాలి

**కురవి, ఆగస్టు 17:** జిల్లా ఎస్పీ డా. శబరీష్, సోమవారం కురవి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ గదులు, రికార్డులు, సిబ్బంది విధుల నిర్వహణను పరిశీలించారు.ముందుగా రిసెప్షన్ విభాగాన్ని పరిశీలించిన ఎస్పీ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజల పిటిషన్లు, వాటి పరిష్కార స్థితి, పెండింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించి, ఎలాంటి అనవసర జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్‌లోని అబుబొ 2.0, స్టేషన్ రైటర్ విభాగం, ఇతర రికార్డులు పరిశీలించిన ఎస్పీ, సిబ్బందిని విధులకు సంబంధించిన పలు అంశాలపై ప్రశ్నించి వారి పనితీరును సమీక్షించారు. కేసులు, పిటిషన్లు, స్టేషన్‌కు సంబంధించిన సమాచారాన్ని అబుబొ 2.0లో ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదు చేసి అప్‌డేట్ చేయాలని సూచించారు.సీసీటీవీ కెమెరాల పనితీరు, కవరేజ్, రికార్డింగ్ పరిస్థితిని పరిశీలించి, సీసీటీవీలను నిరంతరం పర్యవేక్షిస్తూ సక్రమంగా పనిచేసేలా చూడాలని సూచించారు. నేరాల నియంత్రణ, నేరాల దర్యాప్తులో సీసీటీవీ ఫుటేజీని సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు.అనంతరం జనరల్ డైరీ, స్టేషన్ రికార్డులు, రౌడీ షీట్లు, సస్పెక్ట్ షీట్లు, పాయింట్ బుక్స్ తదితరాలను పరిశీలించారు. అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసి, పూర్తిస్థాయిలో నిర్వహించాలని కురవి ఎస్ఐ సతీష్‌కు సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేకంగా సమీక్షించిన ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్, కురవి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రాంతాలు, బ్లాక్ స్పాట్లు వివరాలను ఎస్ఐ సతీష్‌ను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు, అవసరమైన ప్రాంతాల్లో పర్యవేక్షణ పెంచి, వాహనదారులకు అవగాహన కల్పించాలని సూచించారు.మాదకద్రవ్యాల నియంత్రణపై కూడా ఎస్పీ ప్రత్యేకంగా సమీక్షించారు. గంజాయి బీటర్ల వివరాలను సేకరించి, వారిపై నిరంతరం నిఘా ఉంచాలని, గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ (ఎఖూబ) ద్వారా గ్రామాల్లో పోలీసుల నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఎస్పీ సూచించారు. ఎఖూలు తమకు కేటాయించిన గ్రామాలను క్రమం తప్పకుండా సందర్శిస్తూ, గ్రామాల్లోని పరిస్థితులు, నేరాలకు సంబంధించిన సమాచారం, గంజాయి మరియు ఇతర అక్రమ కార్యకలాపాలపై సమాచారాన్ని సేకరించి పోలీస్ స్టేషన్‌కు అందించాలని తెలిపారు.గ్రామాల సందర్శనలు, 100 మరియు 112 ద్వారా వచ్చే కాల్స్, ప్రజల పిటిషన్లపై తీసుకుంటున్న చర్యల వివరాలను కూడా ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో పోలీసుల నిరంతర పర్యటనలు కొనసాగిస్తూ, ప్రజలతో సమన్వయం పెంచుకోవాలని సూచించారు.




## అభాగ్యులకు వసుధ ఫౌండేషన్ సహాయం

**:-వసుధ ఫౌండేషన్ కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం.. మాల కొంతెమ్మ కుటుంబం**



**కౌతాళం,ఆగస్టు 17 ప్రజాజ్యోతి** విద్య,వైద్య సహాయంతో పాటు కుటుంబాలకు చేయూత వసుధ ఫౌండేషన్ ద్వారా సహాయం అలాగే తల్లిదండ్రులు కోల్పోయిన అనాధలు ప్రతిభ ఉండి ఆర్థిక ఇబ్బందులతో ఉన్నత విద్య అభ్యసించలేకపోతున్న పేదలకు ఈ వసుధ ఫౌండేషన్ ఒక భరోసా సంస్థ అదే విదంగా శనివారం రోజున బదినేహాలు గ్రామంలో వసుధ ఫౌండేషన్ సంస్థ నుండి గత కొంతకాలంగా అనారోగ్యంతో బదినేహాల్ గ్రామంలో ఉన్నటువంటి మాల కొంతెమ్మ భర్త లేట్ ఈరన్న అనారోగ్యంతో బాధపడుతున్న సమయంలో వసుధ ఫౌండేషన్ సమస్త కు విషయం తెలపడం జరిగింది వసుధ ఫౌండేషన్ సంస్థ ద్వారా 10,000 రూపాయలు నగదు రూపంలో సహాయం చేయడం జరిగింది.ఈ సహాయం చేసినందుకుగాను వసుధ ఫౌండేషన్ కు అలాగే నకేష్ రెడ్డికి కొంతెమ్మ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఇలాంటి వసుధ ఫౌండేషన్ సంస్థలు ఉండడం వలన అత్యంత పేద కుటుంబాలకు ఆరోగ్య భద్రత అని చెప్పవచ్చు అని వారు తెలిపారు.

## కళ్యాణ లక్ష్మి రద్దు కై కాంగ్రెస్ కుట్ర.

**కొడిమ్యాల :** జగిత్యాల జిల్లా చొప్పదండి నియోజకవర్గం లోని కొడిమ్యాల మండలంలో సోమవారం రోజున చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, పథకాలను తొలగించే కుట్రలను మానుకోవాలని కొడిమ్యాల మండల తహసిల్దార్ నరేష్ కు వినతి పత్రం అందజేశారు.. ×అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ.. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లపై × హైకోర్టు గడువు ఇచ్చిన ప్రభుత్వం ఎందుకు కౌంటర్ దాఖలు చేయలేదన్నారు..×× కోర్టు సాకులతో ఎత్తివేతకు ప్లాన్ చేస్తున్న కాంగ్రెస్ సర్కార్ కు మహిళలే కర్రు కాల్చి వాత పెట్టే రోజులు రానున్నాయని జోష్యం చెప్పారు..× 2014 వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు మానవీయ కోణంలో భారతదేశంలో ఎక్కడా లేని విధంగా పేదింటి ఆడబిడ్డల తల్లిదండ్రులకు ఆడపిల్ల పెళ్లిభారం కాకూడదని మేనమామ గా కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లను ప్రవేశపెట్టిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు. కెసిఆర్ గారి నాయకత్వంలో దాదాపు 13 లక్షల మందికి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లు అందజేసి చరిత్రలో నిలిచారన్నారు తులం బంగారం ఇవ్వవలసి వస్తుందని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను తీసేసే కుట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంది అన్నారు ఇప్పటికైనా పథకాలపై నిర్లక్ష్యం వీడి పెండింగ్ లో ఉన్న కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లను పేదింటి ఆడబిడ్డలకు అందించాలని అన్నారు హైకోర్టు సాకుతో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలను ఎత్తివేతకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్లాన్ చేస్తుందన్నారు హైకోర్టు గడువు ఇచ్చినా కూడా కౌంటర్ దాఖలు చేయని అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు.

## ఘనంగా నాగుల పంచమి

**తాండూర్** నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఐబీ తాండూర్‌లో భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం ఉదయం నుంచే మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పుట్టల వద్దకు చేరుకున్నారు. పుట్టలకు పసుపు, కుంకుమలతో పూజలు చేసి, నాగదేవతకు పాలు పోశారు.కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని నాగదేవతను ప్రార్థించారు. కొందరు భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు. నాగుల పంచమి సందర్భంగా పుట్టల వద్ద భక్తుల సందడి నెలకొంది. సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి, భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.నాగుల పంచమి రోజున నాగదేవతను పూజించడం ఆనవాయితీగా వస్తుందని భక్తులు తెలిపారు. పండుగ సందర్భంగా ఐబీ తాండూర్‌లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## పోలీసుల కారులో గంజాయి అంతా అబద్ధం

**ఒంగోలు** దర్శి నియోజకవర్గ పరిధిలో పోలీసు వాహనంలో గంజాయి లభ్యమైందన్న వార్తలపై దర్శి డిఎస్పి బాలమురళీకృష్ణ స్పందించారు. అంతా అబద్ధమని అన్నారు. సంతనూతలపాడు మరియు మల్లవరం ఎస్ఐలు సాయంత్రం వేళ ప్రయాణిస్తుండగా, ధర్మవరం దాటిన తర్వాత రోడ్డు పక్కన ఒక వ్యక్తి టూ వీలర్తో అనుమానాస్పదంగా కనిపించాడు. పోలీసులను చూసి ఆ వ్యక్తి తన వద్ద ఉన్న ఒక మూటను రోడ్డుపైనే వదిలేసి ద్విచక్రవాహనంపై పరారయ్యాడు. పోలీసులు కారు దిగి చూడగా ఆ మూటలో సుమారు 2 కేజీల గంజాయి, ఒక మందు బాటిల్ ఉన్నాయి. గంజాయితో పారిపోతున్న వ్యక్తిని వెంటాడే క్రమంలో పోలీసులు తమ కారు వేగం పెంచారు. ఈ క్రమంలో ఎదురుగా వచ్చిన ఒక బైక్ను తప్పించబోయి, కారు ఒక ఆటోను బలంగా ఢీకొట్టింది. ఆటోలో ఉన్న నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే ఎస్ఐలు క్షతగాత్రుల ప్రాణరక్షణకు ప్రాధాన్యతనిచ్చారు. 108 అంబులెన్స్కు సమాచారం అందించి, ప్రైవేటు వాహనంలో గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాలైన ఒక మహిళను మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిఫర్ చేశారు. “ఈ ఘటనలో పోలీసులకు గంజాయి విక్రయాలతో ఎలాంటి సంబంధం లేదు. నేరస్థుడిని పట్టుకునే క్రమంలోనే వేగంగా వెళ్లడం వల్ల దురదృష్టవశాత్తు ఆటోను ఢీకొనడం జరిగింది. పారిపోయిన వ్యక్తిపై కేసు నమోదు చేసి సమగ్ర విచారణ జరుపుతామని వెల్లడించారు.

## సంతలో మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించాలి

**అధికారులకు బీజేపీ వినతి..**

**తాండూర్** మండల కేంద్రంలోని బుధవారం కూరగాయల సంత వద్ద ప్రజల సౌకర్యార్థం మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ తాండూర్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం మండల అభివృద్ధి అధికారి, మండల తహసీల్దార్ లకు వినతిపత్రం అందజేశారు.ప్రతి వారం నిర్వహించే బుధవారం కూరగాయల సంతకు తాండూర్ మండలంతో పాటు చుట్టుపక్కల మండలాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో ప్రజలు కూరగాయల కొనుగోలు, విక్రయాల కోసం వస్తుంటారని బీజేపీ నాయకులు తెలిపారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులు మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత పాలకులు, అధికారులపై ఉందని, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సంత ప్రాంగణంలో తక్షణమే పబ్లిక్ టాయిలెట్లను నిర్మించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా శనివారం కూరగాయల సంత వద్ద ఇప్పటికే నిర్మిస్తున్న మూత్రశాలలు, మరుగుదొడ్ల పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. సమస్యను అధికారులు వెంటనే పరిష్కరించాలని, లేకపోతే బీజేపీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు దూడపాక భరత్ కుమార్, బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు చిలుముల శ్రీకృష్ణదేవరాయలు, సీనియర్ నాయకులు పులగం తిరుపతి, యంగార్ తుకారం, జిల్లా కార్యవర్గ సభ్యుడు సిద్ధం మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ కామెర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అలా చేస్తే కెరీర్ వేరేలా ఉండేది



'డాక్టర్ కావాలనుకొని యాక్టర్ అయ్యాను' అని చాలామంది హీరోయిన్లు చెబుతుంటారు. సాయిపల్లవి, శ్రీలీల లాంటి హీరోయిన్లయితే.. డాక్టర్ చదివి కూడా యాక్టర్లయిపోయారు. మలయాళ మందారం ఐశ్వర్య లక్ష్మి కూడా వారి దారిలోనే డాక్టర్ చదివి యాక్టరై విజయాలను అందుకుంటున్నది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ 'అనుకున్నది జరక్కపోవడమే జీవితం. నన్ను డాక్టర్‌గా చూడాలని మా అమ్మానాన్నల కోరిక. నేను కూడా కష్టపడి హౌస్ సర్జన్ చేశాను. ప్రాక్టీస్ మొదలుపెడితే నా కెరీర్ వేరేలా ఉండేదేమో. కానీ నేను అనుకోకుండా మోడలింగ్ వైపు మళ్లాను. తర్వాత సినిమా పిలిచింది. తొలినాళ్లలో అమ్మానాన్నకు నా ప్రవర్తన మింగుడు పడలేదు. విజయాలు రావడం, నా నటనను అంతా మెచ్చుకోవడం.. ఇవన్నీ చూసి వాళ్లు కూడా సైలెంట్ అయిపోయారు' అంటూ ఐశ్వర్య లక్ష్మి చెప్పుకొచ్చింది. సాయిదుర్గతేజ్‌కు జోడీగా ఆమె నటించిన 'సంబరాల ఏటిగట్టు' సినిమా త్వరలోనే విడుదల కానున్నది.




# యథార్థ సంఘటనలతో..!

సామ్రాట్, డీమోన్ పవన్, లిఖిత ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'సాం3'. కృష్ణమాయ దర్శకత్వంలో వి.విజయ నిర్మిస్తున్నారు. త్వరలో విడుదలకానుంది.. ఆదివారం టీజర్‌ను రిలీజ్ చేశారు. యథార్థ సంఘటనల ఆధారంగా సరికొత్త కాన్సెప్ట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కించామని దర్శకుడు తెలిపారు. ఈ సినిమాలో తాను త్రివిక్రమరాజు అనే వైవిధ్యమైన పాత్రలో కనిపిస్తానని హీరో సామ్రాట్ తెలిపారు. భారీ స్థాయిలో విడుదలకు సన్నాహాలు చేస్తున్నామని నిర్మాత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిగ్‌బాస్ సెలబ్రిటీలు పాల్గొన్నారు. ఈ చిత్రానికి సంగీతం: సాయికార్తీక్, దర్శకత్వం: కృష్ణమాయ.

# నాన్‌స్టాప్‌గా 'రాపో23'

హీరో రామ్ పోతినేని స్వీయ దర్శకత్వంలో నటిస్తున్న తాజా చిత్రం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్నది. 'రాపో23' వర్కింగ్ టైటిల్‌తో సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇటీవలే పుదుచ్చేరి శివార్లలో 24 గంటల పాటు నిర్విరామంగా ఈ సినిమా షూటింగ్‌ను జరిపారు. హీరోగా, దర్శకుడిగా ఈ సినిమా కోసం రామ్ ఎంతగానో శ్రమిస్తున్నారని, ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పర్యవేక్షిస్తున్నారని యూనిట్ వర్గాలు తెలిపాయి. 'పుదుచ్చేరిలో వేసిన భారీ సెట్‌లో తొమ్మిది రోజుల పాటు షూటింగ్ జరిపాం. ఇటీవల వర్షాల కారణంగా షెడ్యూల్‌కు బ్రేక్‌పడింది. త్వరలో మళ్లీ షూటింగ్‌ను మొదలుపెడతాం' అని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: సామ్ సీఎస్, నిర్మాత:కృష్ణ పోతినేని.



# కాంబినేషన్ సెట్?



నాగచైతన్య హీరోగా నటించిన తాజా సినిమా 'వృషకర్మ'. నాగచైతన్య కెరీర్‌లోని ఈ 24వ చిత్రం డిసెంబరులో విడుదల కానుందట. 'వృషకర్మ' తర్వాత నాగచైతన్య హీరోగా నటించబోయే సినిమాకు క్లాక్స్, బోయపాటి శ్రీను, శివ నిర్వాణ, పీఎస్ మిత్రన్ వంటి దర్శకుల పేర్లు వినిపించినప్పటికీ ఎవరూ ఫైనలైజ్ కాలేదు. తాజాగా దర్శకుడు వెంకీ అట్లూరి పేరు తెరపైకి వచ్చింది. 'సార్, లక్కీభాస్కర్, విశ్వనాథ్ అండ్ సన్స్ '.. ఇలా వరుస హిట్ చిత్రాలతో దూసుకెళుతోన్న వెంకీ అట్లూరి డైరెక్షన్ లో నాగచైతన్య ఓ సినిమా చేయనున్నారనే టాక్ ఫిల్మ్‌నగర్ సర్కిల్స్‌లో వినిపిస్తోంది. ఒకవేళ ఇదే నిజమైతే.. నాగచైతన్య 25వ సినిమాకు దర్శకత్వం వహించే చాన్స్ వెంకీ అట్లూరికి లభించినట్లే. మరి.. ఈ కాంబినేషన్ సెట్ అవుతుందా? లెట్స్ వెయిట్ అండ్ సీ. ఈ సంగతి ఇలా ఉంచితే... నాగచైతన్యతో తాను ఎప్పుడో ఒక సినిమా చేయాల్సిందని, తన డైరెక్షన్ లో వచ్చిన కొన్ని సినిమాల కథలను నాగచైతన్యకు వినిపించానని, వివిధ కారణాల వల్ల సినిమా చేయడం కుదర్లేదని గతంలో ఓ ఇంటర్వ్యూలో వెంకీ అట్లూరి పేర్కొన్నారు.




# నవంబర్‌లో యాక్షన్ షురూ?

అల్లు అర్జున్‌తో లోకేష్ కనకరాజ్ సినిమా ప్రకటన వెలువడిన నాటి నుంచి అభిమానులు ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్ అప్‌డేట్స్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'పుష్ప' ఫ్రాంచైజీ సినిమాలతో బన్నీ ఇమేజ్ తారాస్థాయికి చేరింది. మరోవైపు యాక్షన్, మాఫియా కథాంశాలతో వరుస హిట్స్ అందిస్తూ సరికొత్త ట్రెండ్ క్రియేట్ చేశారు దర్శకుడు లోకేష్ కనకరాజ్. దాంతో వీరిద్దరి కాంబినేషన్ సినిమాపై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. ఈ సినిమా కోసం లోకేష్ కనకరాజ్ తన పంథాకు భిన్నంగా వినూత్న కథాంశాన్ని సిద్ధం చేస్తున్నారని, పౌరాణిక..ఫాంటసీ అంశాలు కలబోసిన కథ ఇదని వార్తలొస్తున్నాయి. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ సినిమా నవంబర్‌లో సెట్స్‌మీదకు రానుందని తెలిసింది. బాలీవుడ్‌కి చెందిన ఓ అగ్ర హీరో ఈ సినిమాలో నటించనున్నారనే టాక్ కూడా వినిపిస్తున్నది.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,